RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ | 01 ఫిబ్రవరి 2026 ఆదివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:204

# ప్రత్యర్థులవి సొల్లు కబుర్లు.. మావి చేతల పనులు!

పదేళ్ల దొరల పాలనలో పేదలకు ఒరిగింది శూన్యం

కమిషన్ల కక్కుర్తితో కట్టిన కాళేశ్వరం ఏమైందో చూడండి

ఏదులాపురం ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ పై మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు









**ఖమ్మం ప్రతినిధి (ప్రజాబలం)** ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికలు రాగానే ప్రత్యర్థులు మీ ముందుకు వచ్చి 'సొల్లు కబుర్లు' చెబుతారు.. మాయమాటలతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తారు. కానీ, పదేళ్లు అధికారంలో ఉండి పేదవాడికి ఒక ఇల్లు కూడా ఇవ్వని వారు ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతారు?" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బీఆర్ఎస్ పార్టీ పై నిప్పులు చెరిగారు. శనివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 5 6 వ వార్డుల్లో ఆయన విస్తృతంగా పర్యటించి ఎన్నికల శంఖారావం పూరించారు

**అకౌంట్లు నింపుకోవడమే గత పాలకుల ధ్యేయం**

ప్రచార సభల్లో మంత్రి పొంగులేటి పదేండ్ల బీఆర్ఎస్ పాలనపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "గత దొరల పాలనలో పేదలు అనేక ఇబ్బందులు పడ్డారు. ఆనాటి పాలకులు తమ అకౌంట్లు నింపుకోవాలని చూశారే తప్ప, సామాన్యుల సంక్షేమాన్ని గాలికొదిలేశారు. లక్షల కోట్ల ప్రజాధనాన్ని కుమ్మరించి, కేవలం కమిషన్ల కోసం కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు నేడు కళ్లముందే కూలిపోతోంది. ఇది వారి అవినీతికి నిదర్శనం కాదా?" అని ప్రశ్నించారు. రెండు సార్లు అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను వంచించిన చరిత్ర వారిదని ఎద్దేవా చేశారు.

**చేతల ప్రభుత్వం.. ఇందిరమ్మ రాజ్యం**

తాము అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే మాటను నిలబెట్టుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. "మేము మాటలు చెప్పేవాళ్లం కాదు.. పనిచేసే వాళ్లం. రాష్ట్రవ్యాప్తంగా రూ. 22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టాం. అర్హులైన ప్రతి పేదవాడికి ఇళ్ల స్థలంతో పాటు రూ. 5 లక్షల సాయం అందిస్తాం" అని భరోసా ఇచ్చారు. ఉచిత బస్సు ప్రయాణం, ?500లకే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయని, ఇవే తమ ప్రభుత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు

**ఏదులాపురానికి కొత్త హంగులు**

ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని మంత్రి పునరుద్ఘాటించారు. "వచ్చే వర్షాకాలం నాటికి మున్నేరు రక్షణ గోడను పూర్తి చేసి ప్రజల కష్టాలు తీరుస్తాం. ఎఫ్.సి.ఐ గోడౌన్ తరలింపుతో పాటు ఇక్కడ అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తాం. మీ కష్టం తెలిసిన మీ పెద్ద కొడుకుగా నేను మీకు అండగా ఉంటా అని హామీ ఇచ్చారు. విపక్షాల సొల్లు కబుర్లను నమ్మకుండా అభివృద్ధిని కాంక్షిస్తూ హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు


## మహారాష్ట్ర డిప్యూటీ సీఎంగా సునేత్రా పవార్ ప్రమాణ స్వీకారం



ముంబై జనవరి 31 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: విమాన ప్రమాదంలో మరణించిన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్ భార్య సునేత్రా పవార్ ఆ పార్టీ శాసనసభా పక్ష నాయకురాలిగా ఎన్నికయ్యారు. రాజ్యసభ ఎంపీ అయిన ఆమె శనివారం ఉదయం ముంబైలోని విధాన్ భవన్‌కు చేరుకున్నారు. అక్కడ ఎన్సీపీ ఎమ్మెల్యేలతో సునేత్రా పవార్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమెను ఆ పార్టీ శాసనసభా పక్ష నాయకురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కాగా, శనివారం సాయంత్రం 5 గంటలకు మహారాష్ట్ర డిప్యూటీ సీఎంగా సునేత్రా పవార్ ప్రమాణ స్వీకారం చేసారు.దీంతో ఆ రాష్ట్ర తొలి మహిళా ఉప ముఖ్యమంత్రి ఆమె అయినారు.. రాజ్యాంగం ప్రకారం శాసన సభ లేదా శాసన మండలికి ఎన్నిక కాని వ్యక్తి కూడా మంత్రి పదవి చేపట్టవచ్చు. అయితే ఆ వ్యక్తి ఆరు నెలల్లోగా శాసనసభ సభ్యుడిగా (ఎమ్మెల్యే) లేదా

## పాకిస్తాన్ దివాళా అంచున ఉంది.. అప్పులిచ్చి ఆదుకోండి

### పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్



న్యూ ఢిల్లీ జనవరి 31 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );బిచ్చగాళ్లు బిచ్చం కోసం ఇంటింటికీ తిరిగినట్లు తాము కూడా అప్పు కోసం ప్రపంచ దేశాలు తిరిగామని చెప్పుకొచ్చాడు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్. పాక్ ఆర్థిక పరిస్థితి ఎంత దిక్కుమాలిన స్థితిలో ఉందో నేరుగా ఇలా ఆ దేశ ప్రధానే చెప్పడం విశేషం. తాను, దేశ ఆర్మీ చీఫ్ అసిం మునీర్ కలిసి అప్పు కోసం ప్రపంచ దేశాలు తిరిగినట్లు చెప్పుకొచ్చాడు. పాకిస్తాన్‌లో జరిగిన ఒక సమావేశంలో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఈ విషయం వెల్లడించాడు.దాయాది దేశం పాకిస్తాన్ దివాళా అంచున ఉంది. అందుకే తమకు ప్రపంచ దేశాలు అప్పులిచ్చి ఆదుకోవాలంటూ అనేక దేశాలు తిరిగినట్లు షెహబాజ్ షరీఫ్ వెల్లడించాడు. తనతోపాటు పాక్ ఆర్మీ చీఫ్, ఫీల్డ్ మార్షల్ అసిం మునీర్ కలిసి వివిధ దేశాలు తిరిగినట్లు చెప్పుకొచ్చాడు. అనేక దేశాలకు వెళ్లి తమకు ఆర్థిక సాయం చేయాల్సిందిగా సిగ్గు లేకుండా అడుక్కున్నామని, ఈ సమయంలో తామెంతో సిగ్గుపడ్డట్లు, అవమానాన్ని ఎదుర్కొన్నట్లు షరీఫ్ చెప్పాడు. "పాకిస్తాన్ విదేశీ రుణాల మీద ఆధారపడటం సిగ్గు చేటు. దీనివల్ల దేశం ఆర్థికంగా బలహీనంగా మారుతుంది. ఆత్మగౌరవం దెబ్బతింటుంది. మన అధికారులు.. ముఖ్యంగా ఆర్మీ చీఫ్ అసిం మునీర్ ఇబ్బంది ఎదుర్కొన్నాడు. నేను, అసిం కలిసి ప్రపంచ దేశాలు తిరిగి డబ్బు కోసం అడుక్కున్నాం. ఈ సమయంలో ఎంతో అవమానంగా ఫీలయ్యాం. తలవంచుకుని రుణాలు తీసుకున్నాం. ఈ సమయంలో వాళ్లు చెప్పిన అనేక పనులు చేసేందుకు ఒప్పుకోకతప్పలేదు.విదేశీ రుణాలు ఎక్కువగా తీసుకోవడం వల్లే ఐఎంఎఫ్ రుణాలివ్వడం లేదు. మన మిత్రదేశాలైన చైనా, సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్ దేశాలు ఎంతో సాయం చేశాయి. పాక్ ఆర్థిక సంక్షోభంలో అండగా నిలబడ్డాయి" అని షెహబాజ్ షరీఫ్ చెప్పుకొచ్చాడు. పాకిస్తాన్ ఆర్థిక పరిస్తితి అత్యంత దయనీయ స్థితిలో ఉందని చెప్పేందుకు ఆ దేశ ప్రధాని మాటలే సాక్ష్యం. విదేశీ రుణాలు ఇస్తే తప్ప ఆ దేశం ప్రస్తుతం నిలదొక్కుకునే పరిస్థితి లేదు.

## కోఠి ఏటీఎం లో కాల్పులు..ఆరు లక్షల దోపిడి



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్ కోఠి ఎస్బీఐ ప్రధాన కార్యాలయం ముందున్న ఏటీఎం వద్ద వ్యక్తిపై కాల్పులు జరిపిన దుండగులు రూ.6 లక్షలు ఎత్తుకెళ్లారు. శనివారం ఉదయం డబ్బులు డిపాజిట్ చేయడానికి వచ్చిన రిషద్ అనే వ్యక్తిపై గన్ తో కాల్పులు జరిపారు. వద్ద ఉన్న రూ.6 లక్షల నగదు ఎత్తుకెళ్లారు. ఘటనలో రిషద్ కాలికి బులెట్ గాయం అయింది. పోలీసులకు స్పాట్లో రెండు బులెట్స్ లభ్యం అయ్ఆయి. బాధితుడిని ఆసుపత్రికి తరలించి, ఘటనా స్థలంలో సీసీటీవీ ఫుటేజ్ ను పోలీసులు పరిశీలిస్తున్నారు. ఘటనపై ఖైరతాబాద్ జోన్ డిసిపి శిల్పవల్లి వివరణ ఇచ్చారు. కోఠి లోని ఎస్బిఐ ఏటీఎం లో నగదు డిపాజిట్ చేయడానికి బాధితుడు రిషద్ వచ్చారు. రిషద్ డబ్బులు డిపాజిట్ చేయడం పై రెక్కికీ నిర్వహించి దాడి చేసినట్లు తెలుస్తోంది. బాధితుడు నాంపల్లి కి చెందిన బట్టల వ్యాపారి. కాల్పులు జరపడం తో అక్కడే కుప్పకులాడు. ఐదు టీమ్ లతో దుండగులను ,సీసీ టీవీ ఫుటేజ్ ద్వారా గాలిస్తున్నామని అన్నారు.

రిస్షద్ ప్రాణమయం లేనట్లు వైద్యులు నిర్దారించారు



## గాంధీ భవన్ లో

## జహీరాబాద్ కాంగ్రెస్ నాయకులతో సమావేశం



**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** గాంధీ భవన్ లో Tpcc అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జహీరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలోని అన్ని మున్సిపాలిటీ లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యం గా మంత్రులు దామోదర్ రాజనర్సింహ , అజారుద్దీన్ గార్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశం లో MP సురేష్ షెట్కార్ , పార్లమెంట్ పరిధి లోని అన్ని అసెంబ్లీ నియోజక వర్గాల శాసన సభ్యులు డా . సంజీవ రెడ్డి , మదన్ మోహన్ రావు , తోట లక్ష్మి కాంతారావు , ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ , మాజీ మంత్రి చంద్రశేఖర్, TGIIC చైర్ పర్సన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి , సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి , నియోజక వర్గాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి లు పాల్గొన్నారు .

ప్రజాబలం

01 ఫిబ్రవరి 2026 ఆదివారం

# ప్రమాదకరంగా డిజిటల్ అడిక్షన్

డిజిటల్ తెరపై కనిపించే ప్రతిదీ సత్యమేనన్న భావన నేటి సమాజంలో వేగంగా వ్యాపిస్తోంది. ఒక వీడియో వైరల్ అవుతుందంటే అది నిజమేనని, లక్షలాది చందాదారులున్నారంటే అది విశ్వసనీయతకు ముద్రనని భావించే పరిస్థితి ఏర్పడింది. టి సాంకేతిక యుగంలో డిజిటల్ అడిక్షన్' పెను ముప్పుగా మారింది. చిన్నారుల నుంచి పెద్దల వరకు దాదాపు ప్రతి ఒక్కరూ స్మార్ట్‌ఫోన్లకు అతుక్కుపోవడంతో అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. నలుగురితో కలువడం తగ్గిపోయి కుటుంబ, స్నేహ బంధాలు బలహీనమవుతున్నాయి. చిన్నారుల్లో 'డిజిటల్ అడిక్షన్' విపరీతంగా పెరగడంపై కేంద్ర ఆర్థిక సర్వే-2025-26 తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అయితే అల్గోరిథంల ఆధారంగా నడిచే డిజిటల్ ప్రపంచంలో సంఖ్యలు ఆకర్షణీయంగా కనిపించినంత మాత్రాన వాటి వెనుక ఉన్న వాస్తవం కూడా అంతే బలంగా ఉంటుందన్న గ్యారంటీ లేదు. సమాచార విప్లవం ప్రజలకు అవగాహన పెంచుతున్నప్పటికీ, అదే సమయంలో అప్రమత్తత లేకపోతే అవాస్తవాలకూ అవకాశం కల్పిస్తోంది. అందువల్ల మనం స్వీకరిస్తున్న సమాచారాన్ని విమర్శనాత్మకంగా పరిశీలించడం నేటి అత్యవసర అవసరంగా మారింది. భారతదేశంలో యూట్యూబ్ వినియోగం విస్తృతంగా పెరుగుతున్నది అన్నది నిర్వివాద సత్యం. కోట్లాది మంది ఈ వేదికను వార్తలు, వినోదం, అభిప్రాయాల కోసం వినియోగిస్తున్నారు. ప్రముఖ మీడియా సంస్థలు, సంగీత సంస్థలు భారీ సంఖ్యలో చందాదారులతో ముందంజలో ఉన్నాయి. అయితే చందాదారుల సంఖ్యకు, వాస్తవంగా వీడియోలను నిరంతరం వీక్షించే వారి సంఖ్యకు మధ్య వ్యత్యాసం ఉంటుందని అనేక డిజిటల్ విశ్లేషణలు సూచిస్తున్నాయి. అందువల్ల కేవలం గణాంకాల ఆధారంగా ఒక వ్యక్తి లేదా వేదిక ప్రభావాన్ని అంచనా వేయడం సరైన ప్రమాణం కాదన్న అభిప్రాయం బలపడుతోంది. నాణ్యమైన కంటెంట్, విశ్వసనీయత, వీక్షకులతో ఏర్పడే అనుబంధమే దీర్ఘకాలిక ప్రభావానికి కీలకంగా మారుతోంది. డిజిటల్ మాధ్యమాల్లో తప్పుడు సమాచారం వ్యాప్తిని నియంత్రించేందుకు భారత ప్రభుత్వం సమాచార సాంకేతిక నిబంధనలను అమల్లోకి తీసుకొచ్చింది. ప్రజా శాంతి, జాతీయ భద్రతకు భంగం కలిగించే కంటెంట్‌పై చట్టపరమైన చర్యలు తీసుకునే అధికారం సంబంధిత సంస్థలకు ఉంది. గత కొన్నేళ్లలో నిబంధనలను ఉల్లంఘించిన పలు డిజిటల్ ఛానళ్లపై చర్యలు తీసుకున్నట్లు అధికారిక ప్రకటనలు వెలువడ్డాయి. ఇది డిజిటల్ మీడియా రంగం పూర్తిగా నియంత్రణల వెలుపల కాదన్న విషయాన్ని స్పష్టం చేస్తోంది. కాబట్టి కంటెంట్ సృష్టించే వారు చట్టపరమైన పరిమితులను గౌరవిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం మరింత పెరిగింది. యూట్యూబ్ వంటి వేదికల ద్వారా వచ్చే ఆదాయాన్ని కూడా చట్టబద్ధమైన, వృత్తిపరమైన ఆదాయంగానే పరిగణిస్తారన్న అవగాహన క్రమంగా పెరుగుతోంది. సంబంధిత పన్ను నిబంధనల ప్రకారం కొన్ని రకాల డిజిటల్ ఆదాయాలపై పన్ను బాధ్యత ఉంటుంది. ఇది డిజిటల్ కంటెంట్ రంగాన్ని క్రమబద్ధమైన ఆర్థిక వ్యవస్థలో భాగంగా నిలబెడుతోంది. సరైన లెక్కల నిర్వహణ, పారదర్శక ఆర్థిక వ్యవహారాలు క్రియేటర్లకు దీర్ఘకాలిక భద్రతను అందిస్తాయని నిపుణులు సూచిస్తున్నారు. చట్టబద్ధంగా వ్యవహరించడం ద్వారా మాత్రమే ఈ రంగంలో స్థిరమైన ఉపాధి సాధ్యమవుతుందన్న వాస్తవం ఇక్కడ స్పష్టమవుతోంది. కృత్రిమ మేధ ఆధారిత వీడియోలు, ధ్రువీకరణ లేని సమాచారం, సంచలనాత్మక శీర్షికలు సమాజంపై ప్రతికూల ప్రభావంచూపే ప్రమాదం ఉంది. అధిక వీక్షణల కోసం బాధ్యతా రాహిత్యంగా రూపొందించే కంటెంట్ వ్యక్తిగత జీవితాలపైనా, సామాజిక శాంతిపైనా ప్రభావం చూపవచ్చు. ఈ పరిస్థితుల్లో సమాచారాన్ని అందించే క్రియేటర్ల నైతిక బాధ్యతతో పాటు, దాన్ని స్వీకరించే వీక్షకుల విజ్ఞత కూడా సమానంగా అవసరం. డిజిటల్ అక్షరాస్యతను పెంపొందించుకోవడం ద్వారానే తప్పుడు సమాచార ప్రభావాన్ని తగ్గించవచ్చు. డిజిటల్ వేదికలు సమాజ మార్పుకు శక్తివంతమైన సాధనాలుగా ఎదిగాయి. అయితే అవి సత్యం, బాధ్యత, చట్టపరమైన అవగాహనతో నడిచినప్పుడే నిలకడగా ఉంటాయి. కాపీ రైట్, మేధో సంపత్తి హక్కులను గౌరవిస్తూ స్వంత సృజనాత్మకతతో రూపొందిన కంటెంట్‌కే దీర్ఘకాలిక గుర్తింపు లభిస్తుంది. మనం చూస్తున్నది నిజమా కాదా అన్న ప్రశ్నకు సమాధానం వెతకడమే నేటి డిజిటల్ యుగంలో అత్యవసరమైన సామాజిక బాధ్యత. వాస్తవాలను గౌరవిస్తూ, చట్టబద్ధంగా సాగే డిజిటల్ ప్రయాణమే దేశ అభివృద్ధికి నిజమైన తోడ్పాటునందిస్తుంది.ముఖ్యంగా 15-24 మధ్య వయస్కుల్లో సోషల్ మీడియా వినియోగం ఆందోళనకర స్థాయికి చేరినట్టు తెలిపింది. మన దేశయువతలో సోషల్ మీడియా స్క్రోలింగ్, గేమింగ్ డిజార్డర్లు పెరుగుతున్నట్టు స్పష్టం చేసింది. వీటి వల్ల నిద్రలేమి, కోపం, సామాజిక బంధాలకు దూరంగా ఉండాలనే భావన అధికమై డిప్రెషన్‌కు లోనవుతున్నట్టు వివరించింది. 'టెలీ మానస్'కు ఏడాది కాలంలోనే 32 లక్షల ఫోన్‌కాల్స్ రావడంపై ఆర్థిక సర్వే ఆందోళన వ్యక్తం చేసింది.దేశంలో డిజిటల్ అడిక్షన్‌ను నిరోధించేందుకు ఇప్పటికే కొన్ని సంస్థలు చేపట్టిన కార్యక్రమాలను ఆర్థిక సర్వే ప్రస్తావించింది. పాఠశాలలు, స్కూలు బస్సుల్లో సురక్షిత ఇంటర్నెట్ వాడకానికి సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్‌ఈ), స్క్రీన్ టైమ్ లిమిట్, ఆన్‌లైన్ సేఫ్టీపై నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ కొన్ని మార్గదర్శకాలు జారీచేసినట్టు వెల్లడించింది. డిజిటల్ అడిక్షన్‌ను తగ్గించేందుకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఆఫ్‌లైన్ యూత్ హబ్స్ ఏర్పాటు చేయాలని సర్వే సూచించింది. ఆయా ప్రదేశాల్లో ఆల్టర్నేట్ డిజిటల్ స్పేస్‌లు ఏర్పాటు చేయాలని తెలిపింది. పాఠశాలల్లో 'డిజిటల్ వెల్‌నెస్', సైబర్ సేఫ్టీ, మానసిక ఆరోగ్యంపై పాఠ్యాంశాలు బోధించాలని పేర్కొన్నది.డిజిటల్ అడిక్షన్‌తో మెదడుపై తీవ్ర ప్రభావం పడుతుంది. విద్యార్థులు చదువులో వెనుకబడతారు. సామాజిక సంబంధాలు తగ్గుతాయి. దీన్ని నిరోధించాలంటే స్క్రీన్‌టైమ్‌ను నియంత్రించుకోవాలి. రోజుకు కనీసం 1-2 గంటలు ఫోన్ లేకుండా గడపడం అలవాటు చేసుకోవాలి. ఫోన్‌కు బదులు నడక, క్రీడలు, యోగా వంటివి చేయాలి. తద్వారా మెదడుకు విశ్రాంతి లభించి భావోద్వేగాల సమతుల్యత మెరుగుపడుతుంది. మెదడులో డోపమైన్, సెరటోనిన్ లాంటి సానుకూల రసాయనాలు పెరగడం ద్వారా డిప్రెషన్ తగ్గుతుంది. నిద్రకు ఉపక్రమించే ముందు మొబైల్ వాడకూడదు. కనీసం గంట ముందే ఫోన్ చూడటం ఆపేయాలి. లేకుంటే స్క్రీన్ల నుంచి వెలువడే నీలి కాంతి మెలటోనిన్ హార్మోన్ల ఉత్పత్తిని తగ్గించి నిద్రకు ఆటంకం కలిగిస్తుంది. పిల్లలు చిరాకు పడటం, ఒంటరిగా ఫీల్ కావడం, చదువుపై ఆసక్తి తగ్గడం లాంటి లక్షణాలను డిజిటల్ అడిక్షన్‌కు సంకేతాలుగా భావించాలి. అవసరమైతే వైద్యనిపుణుల సహాయం తీసుకోవాలి.

# సీఎం ఆదేశాలతో

## విజన్ 2047 లక్ష్య సాధనలో భాగంగా సీఎస్ సమీక్షా



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్, జనవరి 31 :: ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు విజన్ 2047 లక్ష్య సాధనలో భాగంగా ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు రెవెన్యూ, దేవాదాయ, పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీస్ లు, రవాణా, రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలపై డా. బి. ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో ఉన్నతాధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.

దేవాదాయ, చేనేత, వస్త్ర పరిశ్రమ అభివృద్ధి శాఖ : దేవాదాయ శాఖ పరిధిలోని ప్రముఖ ఆలయాల అభివృద్ధి, సౌకర్యాల కల్పన, పరిపాలన వ్యవస్థ పై సమీక్షించారు. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం (యాదగిరిగుట్ట), వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం, ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. రాష్ట్రంలోని ఇతర ప్రముఖ దేవాలయాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, భక్తులకు అందిస్తున్న వసతులు, భద్రత, పారిశుద్ధ్యం, ప్రసాదాల పంపిణీ, రవాణా సౌకర్యాలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా యాదగిరిగుట్ట, వేములవాడ, భక్తుల రద్దీ ఉండే ఇతర ఆలయాల్లో దర్శన క్యూల నిర్వహణ, పార్కింగ్, త్రాగునీరు, టాయిలెట్స్, పరిసరాల పరిశుభ్రత నిర్వహణను మరింత మెరుగుపరచాలని సూచించారు.

వచ్చే సంవత్సరం జరిగే గోదావరి పుష్కరాలకు పుష్కర ఘాట్ల అభివృద్ధి, రహదారుల విస్తరణ, ఇతర మౌలిక వసతుల కల్పనకు తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గోదావరి నది తీరంలో దాదాపు 69 ప్రాంతాలలో 74 పుష్కర ఘాట్లను గుర్తించామని అధికారులు తెలిపారు. త్వరితగతిన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి తగు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను సి.ఎస్ ఆదేశించారు. హ్యాండ్లూమ్స్, టెక్స్టైల్స్ డిపార్ట్మెంట్ ద్వారా చేనేత కళాకారులకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి ప్రోత్సహించాలని సూచించారు.

రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ల శాఖ : సమీక్షా సమావేశంలో భూ భారతి రికార్డుల నిర్వహణ, రైతులకు అందిస్తున్న సేవలు, భూ సర్వేలు, సబ్ రిజిస్ట్రార్ల కార్యాలయ భవనాల నిర్మాణం, ఇ-ఫైలింగ్, లైసెన్స్ సర్వేయర్లు, 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యసాధన, తదితర అంశాలపై సమీక్షించారు.

పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసెస్, శాఖ: క్రీడలు, యువజన సర్వీసులు, పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, సెట్విన్, రాష్ట్ర మ్యూజియమ్స్ అభివృద్ధి, ఆయా శాఖల పనితీరుపై సి.ఎస్ సమీక్షించారు. ప్రస్తుత కార్యక్రమాల అమలు స్థితి, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికల, తెలంగాణ 2047 విజన్ లక్ష్య సాధన పై విస్తృతంగా చర్చించారు. ముఖ్యమంత్రి ఆదేశాల నేపథ్యంలో రాబోయే 2036 ఒలింపిక్స్ నాటికి రాష్ట్రంలో అంతర్జాతీయ క్రీడాకారులను అధిక సంఖ్యలో తయారు చేసే విధంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ రైజింగ్ 2047లో భాగంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఆ విధంగా క్రీడల అభివృద్ధికి యువతను గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రీడల వైపు మరింత ఆకర్షించే విధంగా విధానాలను రూపొందించాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. యువజన సర్వీసులు శాఖ ద్వారా అమలు చేస్తున్న నైపుణ్యాభివృద్ధి, నాయకత్వ శిక్షణ, యువత సంక్షేమ కార్యక్రమాలు లక్ష్య సాధనలో ఉండేలా పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు. ముఖ్యంగా యువతలో క్రీడా ప్రతిభను గుర్తించి, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ప్రోత్సహించే విధంగా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. క్రీడాకారులకు అందిస్తున్న శిక్షణ, కోచింగ్ సదుపాయాలు, ప్రోత్సాహకాలు, అవార్డులు, ఆర్థిక సహాయంపై సమీక్ష జరిపి ప్రతిభావంతులైన క్రీడాకారులను మరింతగా ప్రోత్సహించాలని అన్నారు. ఈ సందర్భంగా సీఎం కప్ వాట్సాప్ యాప్ ను ఆవిష్కరించారు. పర్యాటక రంగంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న చారిత్రాత్మక ప్రదేశాలను అభివృద్ధి చేసి పర్యాటకులను ఆకర్షించాలని అన్నారు.



రవాణా, రోడ్లు భవనాలు శాఖ : సమావేశంలో రాష్ట్ర రహదారుల నిర్మాణం, నిర్వహణ, ప్రభుత్వ భవనాల నిర్మాణ పురోగతి, నాణ్యత ప్రమాణాలు, ప్రజలకు అందిస్తున్న సేవల సామర్థ్యం తదితర అంశాలపై ప్రధాన కార్యదర్శి సమగ్రంగా సమీక్షించారు. రహదారుల అభివృద్ధి రాష్ట్ర ఆర్థిక వృద్ధికి కీలకమని, ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలను అనుసంధానించే రహదారుల పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ విభాగంలో చేపట్టిన పలు ప్రభుత్వ ఆసుపత్రులు వరంగల్, ఎల్.బి.నగర్, ఆల్వాల్, సనత్ నగర్, న్యూ ఉస్మానియా, హైకోర్టు నూతన భవనం, భవన నిర్మాణ పనులు నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రవాణా శాఖకు సంబంధించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా సేవలు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా అందించాలని, వాహనాల నమోదు, డ్రైవింగ్ లైసెన్సులు, రహదారి భద్రత చర్యల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. రహదారి ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలను మరింత బలోపేతం చేయాలని తెలిపారు.

పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ : పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, సెర్ప్, మిషన్ భగీరథ శాఖల పనితీరు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, గ్రామ పంచాయతీల పనితీరు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, ఉపాధి హామీ పథకం అమలు పురోగతి, గ్రామీణ రహదారుల అభివృద్ధి, మహిళ సంఘాల బ్యాంక్ లింకేజ్, తదితర అంశాలపై సి.ఎస్ సమీక్షించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు సకాలంలో అందేలా అధికారులు మరింత బాధ్యతతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. పథకాల అమలులో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పారదర్శకతను పాటించాలని అన్నారు. గ్రామాల్లో రానున్న వేసవి కాలంలో త్రాగు నీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జయేష్ రంజన్, వికాస్ రాజ్, ముఖ్యకార్యదర్శులు శైలజా రామయ్యర్, సందీప్ కుమార్ సుల్తానియా, ఎన్. శ్రీధర్, రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్.లోకేష్ కుమార్, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, సెర్ప్ సీఈఓ దివ్య, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి కమిషనర్ శృతి ఓఝా, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ఐజి రాజీవ్ గాంధీ హన్మంతు, దేవాదాయశాఖ డైరెక్టర్ ఎస్. హరీష్, డైరెక్టర్ స్పోర్ట్స్ VC & వీణ సోనిబాలా దేవి, డైరెక్టర్ కల్చర్ నరసింహారెడ్డి, ఇంజనీర్ -- ఇన్ -- చీఫ్ లు ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# గద్దర్ జయంతి సందర్భంగా ఘన నివాళి: టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** ప్రజా గాయకుడు, విప్లవ కవి, సామాజిక చైతన్యానికి ప్రతీక అయిన గద్దర్ జయంతి సందర్భంగా ఘన నివాళి

గద్దర్ గారి పోరాట జీవితం, ప్రజల పక్షాన నిలిచిన ఆయన కళా ప్రయాణం స్ఫూర్తి

"గద్దర్ గారు తన గళంతో, తన పాటలతో అణగారిన వర్గాల ఆర్తిని దేశం ముందుకు తీసుకొచ్చారు.

సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య విలువల కోసం ఆయన చేసిన పోరాటం ఈ దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది.

ప్రజల హక్కుల కోసం నిలబడే కళాకారుడిగా ఆయన ప్రతి పాట ఒక ఉద్యమం, ప్రతి మాట ఒక మేల్కొలుపు" అని టీపీసీసీ చీఫ్ అన్నారు.

తెలంగాణ ఉద్యమ కాలంలో గద్దర్ గారి పాటలు కోట్లాది ప్రజలకు ధైర్యం భరోసా నింపాయని, ప్రజా ఉద్యమాలకు సాంస్కృతిక శక్తి ఎంత అవసరమో ఆయన నిరూపించారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే స్వరం ఎంత ముఖ్యమో గద్దర్ తన జీవితంతో చూపించారని, ఆయన ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడిన వారిని గౌరవిస్తుందని, సామాజిక న్యాయం, లౌకికత్వం, సమానత్వం వంటి విలువలను కాపాడేందుకు నిరంతరం పోరాడుతుందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. గద్దర్ గారి ఆలోచనలు, ఆదర్శాలు ప్రజా పాలనలో విధానాల రూపంలో ప్రతిఫలించేలా పనిచేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులదని అన్నారు.

# మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డికి అపూర్వ స్వాగతం

తిరుపతిమాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డికి ఘన స్వాగతం లభించింది. అక్రమ మద్యం కేసులో 226 రోజుల తర్వాత అయన బెయిల్ పై విడుదల అయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అయనకు స్వాగతం పలకడానికి పార్టీ శ్రేణులు ఏర్పేడు టోల్ ప్లాజా వద్ద భారీగా చేరుకున్నాయి. బాణా సంచా పేల్చి సంబరాలు జరుపుకుంటూ చెవిరెడ్డికి ఘన స్వాగతం పలికారు. తమ అభిమాన నాయకుడిని చూసి భావోద్వేగానికి గురయ్యారు. బాస్ ఈజ్ బ్యాక్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. 200 కు పైగా కార్లతో టోల్ ప్లాజా వద్ద నుంచి ర్యాలీగా ఆయన వెన్నంటే వచ్చారు.

# పోలింగ్ సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

### ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్

:రాజన్న సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా ఇంచార్జి కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్,మున్సిపల్ ఎన్నికల జిల్లా సాధారణపరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ శనివారం పూర్తి చేశారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్,నోడల్ అధికారులు శ్రీనివాసాచారి జగన్ మోహన్ రెడ్డి జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, భారతి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూం ఇండ్ల పనులను వేగవంతం చేయండి

## అన్ని మౌలిక వసతులతో త్వరలోనే లబ్ధిదారులకు కేటాయిస్తాం

## కుత్బుల్లాపూర్ లో 4000 డబుల్ బెడ్ రూం ఇండ్లు

## గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ వి.పి.గౌతం



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జనవరి 31:**జిహెచ్ ఎంసి పరిధిలో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల కాలనీల్లో కొనసాగుతున్న పనులన్నిటిని త్వరితగతిన పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ.వి.పి.గౌతం అధికారులను ఆదేశించారు. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో నిర్మాణంలో ఉన్న సుమారు 4000 ఇండ్ల పనులను, దాదాపుగా రూ. 300 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టన పనులపై క్షేత్ర స్థాయిలో పర్యటించి సమీక్షించారు. శనివారం నాడు ఆయన బౌరంపేట, గాగిల్లాపూర్, దుండిగల్ ప్రాంతాల్లోని డబుల్ బెడ్ రూం ఇళ్ల కాలనీల్లో విస్తృతంగా పర్యటించారు. ప్రతి కాలనీలోనూ మౌలిక సదుపాయాలతో పాటు, పాఠశాల, పార్కు, అంగన్ వాడీ, రేషన్ షాపుల వంటివి తప్పనిసరిగా ఉండేలా చూడాలని, ఆహ్లాదకర వాతావరణంలో ప్రజలు నివసించేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కాలనీలను బహుళ అంతస్తుల్లో బ్లాకులుగా నిర్మిస్తున్నందున , ప్రతి బ్లాక్ ను ఒక ప్రాజెక్టుగా తీసుకుని ప్రణాళికా బద్ధంగా పనులన్నిటినీ పూర్తి చేయాలని నిర్దేశించారు.

తొలుత బౌరంపేటలో వివిధ దశల్లో ఉన్న 15 బ్లాకుల్లోని 1620 ఇండ్ల పనులను పరిశీలించారు. ఈ పనులను బ్లాకుల వారీగా పూర్తి చేయాలని, డ్రైనేజి, వాటర్ వర్క్స్, విద్యుత్ సంబంధిత పనులను వెంటనే చేపట్టాలని సూచించారు. అలాగే ఇక్కడ నివసించే వారి సౌకర్యార్థం నిర్మిస్తున్నషాపులను కూడా తగినంత విస్తీర్ణంలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, కాంట్రాక్టర్లకు సూచించారు. వీలైనంత త్వరగా వీటిని పూర్తి చేస్తే, లబ్ధిదారులకు అలాట్ చేస్తామని స్పష్టం చేశారు.

అటు తరువాత ఆయనతీ గాగిల్లాపూర్ లోని రెండు ప్రాజెక్టులను సందర్శించి, అక్కడి పనుల పురోగతిపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఇక్కడ స్థానికులకు కల్పిస్తున్న సదుపాయాలపై ఆరా తీసి, ఈ కాలనీల్లో పునరావసం కింద కేటాయించవలసిన వారికి తొలి ప్రాధాన్యంతో ఇండ్ల కేటాయింపు ప్రక్రియను చేపట్టాలని ప్రత్యేక కార్యదర్శి శ్రీ విపి గౌతం పేర్కొన్నారు. ఈ కాలనీకి సంబంధించి అప్రోచ్ రోడ్ సరిగా లేని విషయాన్ని గమనించి ఇందుకు సంబంధించిన పనులను వెంటనే చేపట్టాలని స్థానిక మున్సిపల్ అధికారులకు చెప్పారు. అటు తరువాత దుండిగల్ లో నిర్మాణంలో ఉన్న 864 ఇండ్ల పురోగతిని సమీక్షించారు.

కాగా డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు, ఆయా కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులపై ఏమైనా ఇబ్బందులు ఎదురైతే తన దృష్టి తీసుకుని వస్తే ఆయా విభాగాల ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. ఈ పర్యటనలో హౌసింగ్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు శ్రీ ఎం.చైతన్య కుమార్, శ్రీ పి.బలరాం, శ్రీ జి. విజయకుమార్, మేడ్చల్ మల్కాజిగిరి ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీ రమణమూర్తి. జిహెచ్ఎంసి అధికారులు శ్రీ పి.వి. రవీందర్, స్థానిక తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ స్థలాలు కబ్జాకాకుండా చర్యలు

నగరంలోని ముఖ్యమైన ప్రాంతాల్లో రాజీవ్ స్వగృహ, హౌసింగ్ బోర్డుకు ఉన్న భూములన్నిటికి ప్రహారీ గోడల నిర్మించాలని అవి అన్యాక్రాంతం కాకుండా నిరంతరం పర్యవేక్షించాలని గృహనిర్మాణ శాఖ ప్రత్యక కార్యదర్శి శ్రీ విపి గౌతం అధికారులను ఆదేశించారు.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని గాజుల రామారం, బౌరం పేట ప్రాంతాల్లో రాజీవ్ స్వగృహ, హౌసింగ్ బోర్డుకు చెందిన పలు అపార్ట్ మెంట్ టవర్లను, ఓపెన్ ప్లాట్లను, ఇతర భూములను సందర్శించారు. ప్రాంతాల్లో ఈ రెండు సంస్థలకు సుమారు 40 ఎకరాలకు పైగా ఖాళీ భూములున్నాయి. వీటన్నటిని నిశితంగా పరిశీలించి ఇవి అన్యాక్రాంతం కాకుండా ప్రహారీ గోడలను నిర్మించాలని, సెక్యూరిటీ గార్డులను కూడా నియమించాలని స్పష్టమైన ఆదేశాలిచ్చారు. బాచుపల్లి ప్రాంతంలో రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ కు చెందిన భూముల్లోని ఆక్రమణలను హైడ్రా సిబ్బంది ఇటీవల కూల్చి వేశారు. ఆ ప్రాంతాలను పరిశీలించి ఇకపై ప్రభుత్వ భూముల పరిరక్షపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని హౌసింగ్ బోర్డు, రాజీవ్ స్వగృహ అధికారులకు సూచించారు.

# తమ న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించాలి: పోస్ట్ ఆఫీస్ ఉద్యోగులు



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జనవరి31:**నగర వ్యాప్తంగా పోస్ట్ ఆఫీస్ లలో పనిచేస్తున్న పోస్ట్ మెన్, మల్టీ టాస్కింగ్ స్టాఫ్ సమస్యలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని పోస్ట్ మెన్, మల్టీ టాస్కింగ్ స్టాఫ్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సికింద్రాబాద్ డివిజన్ ప్రెసిడెంట్ అశోక్ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్, నేషనల్ యూనియన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్, భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు ఉస్మానియా యూనివర్సిటీలో ఉన్న హైదరాబాద్ హెడ్ క్వార్టర్స్ రీజియన్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. నిరసన కార్యక్రమానికి నగరవ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు యూనియన్ నాయకులు మాట్లాడుతూ మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ లలో తమకు సరైన మౌలిక సదుపాయాలు లేవని ఆరోపించారు. అన్ని డెలివరీ సెంటర్లలో మౌలిక సదుపాయాలు అయిన త్రాగునీరు, టాయిలెట్, ఉద్యోగులకు కూర్చునే వసతి లేక తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. పోస్ట్ ఆఫీస్ లలో సరిపడా సిబ్బంది లేక తమపై పని ఒత్తిడి తీవ్రంగా పెరిగిందని సిబ్బంది కొరతను వెంటనే భర్తీ చేసి తమపై పని భారాన్ని తగ్గించాలని కోరారు. లీవ్ డ ఖాళీ పోస్ట్ మెన్ , ఎంటిఎస్ పోస్టులకు సబ్సిట్యూట్ లను వెంటనే నియమించాలన్నారు. ఇప్పటికే పని చేస్తున్న సబ్సిట్యూట్లకు బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని కోరారు. డైరెక్టరేట్ ఆదేశాల ప్రకారం పని సమయాలను కచ్చితంగా అమలు చేయాలన్నారు. పోస్ట్ మెన్, ఎంటీఎస్ లకు సంబంధించిన పెండింగ్ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆదివారం సెలవు దినం అయినా కూడా తమతో బలవంతంగా ఆదివారం కూడా పని చేయిస్తున్నారనితీ మండిపడ్డారు. అన్యాయమైన పని భారం పెంపు విధానాలను తక్షణమే నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తమ డిమాండ్ లను పరిష్కరించని నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యోగులతో 1000 మందితో పెద్ద ఎత్తున ఇందిరా పార్క్ వద్ద ఉన్న ధర్నా చౌక్ లో ధర్నా కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పీజేసీఎ నాయకులైన ఎం మధుసూదన్ రావు, కృష్ణ, షేక్. లాల్ మియా, మొహమ్మద్, వై ప్రసాద్, శ్రీనివాస చారి, డివిజన్లోని డివిజనల్ ప్రెసిడెంట్లులు, కార్యదర్శులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు

బద్వేలు పేదల సేవే పరమావధిగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ×పేదల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందించిన డిసిసి బ్యాంక్ చైర్మన్ప్రజాసేవే పరమావధిగా తమ ఇంటి ముందుకొచ్చిన అభిమాన నేతకు జననీరాజనాలు పలికిన ప్రజలు× బద్వేల్ మున్సిపాలిటీ 25డ26 వార్డులో భావనారాయణ నగర్ లో ఈ నెల పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 25 వ వార్డు టీడీపీ కౌన్సిలర్ నాగిరెడ్డి శివమ్మ, టీడీపీ నాయకులు డాక్టర్ ఓబుళాపురం రాజశేఖర్, టీడీపీ నాయకులు అరవ శ్రీనివాస రెడ్డి,మున్సిపాలిటీ మాజీ అధ్యక్షుడు కొంకుల రాంబాబు, బద్వేలు మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు బీరం జయరామి రెడ్డి, మాజీ కౌన్సిలర్ అశోకరాజు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గాజులపల్లి శంకర్ రెడ్డి,విద్యాకమిటీ చైర్మన్ శ్రీనివాసులు, చింతవాండ్ల పల్లె బోవిళ్ళ నరసింహారెడ్డి, టీడీపీ నాయకులు 25 వ వార్డు ఇంచార్జి నాగిరెడ్డి జనార్దన్ రెడ్డి, లక్ష్మీనారాయణ , శ్రీనివాసులు , మీరయ్య మరియు సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్లు పంపిణీ చేసి, ప్రజల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్న కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణరెడ్డి

# మీ వాడిని మీ ఇంటి వాడిని ఆశీర్వదించండి

## 28వ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నూకల రామ్మోహన్ రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి (ప్రజాబలం )** ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికలలో 28 వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నూకల రామ్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారంలో గడపగడపకు కాంగ్రెస్ నినాదంతో ప్రచారంలో ఊరెత్తిస్తున్నారు మీ వాడిని మీ ఇంటి వాడిని నన్ను ఆశీర్వదించండి అంటూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పరిపాలనలో చేపడుతున్న సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికి వివరిస్తూ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ఓటెయ్యాలని ఎదులాపురం మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నెంబర్ వన్ స్థానంలో రాష్ట్రంలోనే రోల్ మోడల్ గా చేస్తానని అభయమిచ్చిన రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీస్సులతో 28వ వార్డు ను అభివృద్ధివైపు సంక్షేమ వైపు నడిపిస్తానని వారు అభయమిచ్చారు. వార్డు లోని ఓటర్లందరూ కాంగ్రెస్ పార్టీకే తమ యొక్క మద్దతును తెలియజేస్తున్నారని జోరుగా హుషారుగా వందలాది మంది కార్యకర్తలు విస్తృత ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భూక్య సురేష్ నాయక్ మంగీలాల్ బొడ్డు బొందయ్య సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 30 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మున్సిపల్ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించిన మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు.సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చేస్తామని,మంచి మనసుతో ఆదరించి,భారీ మెజార్టీతో మున్సిపల్ ఎలక్షన్ లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను, నన్ను ఎలాగైతే ఆదరించి, గెలిపించారో అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారి మెజార్టీతో పిలుపునిచ్చారు.

లక్షెట్టిపేటలో మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్స్ అభ్యర్థులు,

1.గొల్ల కాంతయ్య.
2.దొంత అంజలి-నర్సయ్య,
3.చెల్లా నాగభూషణం,
4.మోత్కూరి రాజేశ్వరి-వెంకటస్వామిగౌడ్,
5.శనిగరపు చిన్నయ్య,
6.తోట సువర్ణ-రమేష్,
7.బోద రాజు,
8.రామదేని చంద్రకళ-పెద్ద వెంకటేష్,
9.వొడ్డపల్లి రాయలింగు,
10,పెండం పద్మ-రాజు,
11,సూరం చంద్రమౌళి,
12.పర్విన్ సుల్తానా-ఆరిఫ్,
13.చాతరాజు రాజన్న,
14.అడ్డగూరి రమేష్,
15.గోపే సుజాత-చిన్నా రమేష్,

# రోడ్డు భద్రత అందరి బాధ్యత



రాజన్న సిరిసిల్ల జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో ముక్యాతితులుగా అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ నాగేంద్ర చారి, సిఐ కృష్ణ,ఎస్ఐ లు పాల్గొని సిరిసిల్ల పట్టణంలో సుమారు 2000 మంది ప్రైవేటు పాఠశాల విద్యార్థులతో మెగా ర్యాలీ నిర్వహించడం జరిగినాది జిల్లా రవాణా శాఖ వారి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవం జనవరి ఒకటవ తారీఖు నుండి 31 తారీకు వరకు జరిపిన కార్యక్రమాలలో చివరి రోజున పట్టణంలోని వివిధ పాఠశాల నుంచి సుమారు 2000 మంది విద్యార్థులతో బతుకమ్మ ఘాట్ నుండి పాత బస్టాండ్ మీదుగా అంబేద్కర్ చౌక్ వరకు రోడ్డు భద్రతకు సంబంధించి ప్లే కార్డులు పట్టుకొని రోడ్డు భద్రత గురించి నినాదిలిస్తూ హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించడం వలన కలుగు ప్రాముఖ్యతలు వివరిస్తూ భారీ ర్యాలీ తీశారు. జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మద్యం సేవించి వాహనం నడపరాదని మొబైల్ మాట్లాడుతూ వాహనాన్ని ఎట్టి పరిస్థితుల్లో నడపరాదని కారు ఇతర వాహనాలు నడిపించే వాహనదారులు సీట్ బెల్ట్ ధరించాలని ఓవర్ స్పీడ్ గా వెళ్లవద్దని తెలిపారు అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ఈ దేశ భవిష్యత్తు పిల్లలేఆని రేపు రాబోయే తరంలో మీరంతా రోడ్డు ప్రమాదాలు జరగని రోడ్డు ఉండాలని తెలియజేస్తూ భావితరాలకు మీరే ఆదర్శం అని తెలిపారు. గత కొంతకాలంగా ఎక్కువగా రోడ్డు ప్రమాదాలతోనే చనిపోవడం జరుగుతుందని తెలిపారు. డి.ఎస్.పి మాట్లాడుతూ ర్యాలీ కి వచ్చిన విద్యార్థులను ఉద్దేశించి రోడ్డు మాది భవిష్యత్తు మీది అనే నినాదం చేసారు ఇలాంటి అవేర్నెస్ ప్రోగ్రాం ద్వారా అందరికీ తెలియజేసే బాధ్యత మీపై ఉంటుందని తెలిపారు.ర్యాలీ అనంతరం విద్యార్థులతో రోడ్డు పైన ఉన్న వాహనదారులతో రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటిస్తామని రవాణా శాఖ మోటార్ వాహనముల తనిఖీ అధికారి ప్రతిజ్ఞ చేపించారు కార్యక్రమానికి రవాణా శాఖ అధికారి వి. లక్ష్మణ్ సహాయక మోటారు వాహనంల తనిఖీ అధికారి రజని,పృథ్వీరాజ్ వర్మ, సిబ్బంది రమ్య, సౌమ్య, ప్రశాంత్,ఎల్లేష్, ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

## పిడుగురాళ్లలో ఉద్రిక్తత

పిడుగురాళ్ల లో శనివారం ఉద్రిక్తత నెలకొంది. వందలాదిమంది వైసీపీ నాయకులు,కార్యకర్తలు తోటి నడి రోడ్డుపై మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి హల్చల్ చేసారు. పోలీస్ స్టేషన్లో పైకి దండయాత్రలా మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి వచ్చారు. పిడుగురాళ్ల పట్టణంలోని కల్తీ నెయ్యి మహా పాపం నిజం అంటూ ఫ్లెక్సీలు గుర్తు తెలియని వ్యక్తులు ఏర్పాటు చేయడాన్ని అయన ఖండించారు. తన అనుచరులతో వాటిని తొలగించారు. ఫ్లెక్సీలను దగ్గరుండి చింపేసారు. ఒక్కసారిగా వందల మంది నడి రోడ్డుపైకి రావడంతో ప్రజలు భయభ్రాంతులకు గురైయారు.

# మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం యధాతథంగా కొనసాగించాలంటూ

## గోషామహల్ లో మౌన సత్యాగ్రహ దీక్ష చేపట్టిన కాంగ్రెస్ నేతలు










**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:**గోషామహల్ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం యధాతథంగా కొనసాగించాలంటూ గోషామహల్ లో మౌన సత్యాగ్రహ దీక్ష చేపట్టిన కాంగ్రెస్ నేతలు ఎగ్జిబిషన్ గ్రౌండ్ మరియు జంభాగ్ డివిజన్ ,గన్ ఫౌండ్రీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఎమ్ జే మార్కెట్ ,హనుమాన్ టేకడీ బొగ్గుల కుంట లలో మౌన దీక్ష

దీక్షలో పాల్గొన్న ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షులు మోతా రోహిత్ ,గోషామహల్ నియోజకవర్గ ఇంచార్జ్ సునీత రావు,మమతా గుప్త, పరమేశ్వరి సింగ్, కన్ను భాయ్, రాంశెట్టి నరేందర్,నిర్మల్ కూమార్ యాదవ్ ,బద్దం సతీష్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్ ,నాగేష్, ఇఫతేఖర్, నర్సింగ్, చెంద్ర మోహన్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, కైలాష్ సింగ్, పండితే, అశోక్, శ్రీనివాస్, యోగి, రాంబాబు,జైశెంకర్, ఆఫ్,తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద గ్రామీణ కుటుంబాలకు ఉపాధి కల్పించాలన్న సదుద్దేశంతో ఆనాటి యూపీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథాతథంగా కొనసాగించి

ఉపాధి హామీకి ప్రత్యామ్నాయంగా కేంద్రం తీసుకొచ్చిన 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్--గ్రామీణ వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు

# ఫైర్ సేఫ్టీ తనిఖీలకు నెల విరామం.

-అవగాహనా కార్యక్రమాలకు హైడ్రా శ్రీకారం.

-వ్యాపార సంఘాలతో హైడ్రా సమావేశం

-నెల తర్వాత కఠిన చర్యలకు ఆదేశం





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించని షాపుల సీజ్ చేసే కార్యక్రమానికి నెల రోజులు హైడ్రా విరమాం ఇచ్చింది. ఈ నెల రోజుల గడువులో అగ్ని ప్రమాదాలకు ఆస్కారం లేకుండా షాపులు, వ్యాపార సముదాయాల వారు అన్ని జాగ్రత్తలూ తీసుకోవాలని హైడ్రా నిర్ణయించింది. నెల తర్వాత తనిఖీలు ముమ్మరం చేసి నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలుంటాయని హెచ్చరించింది. ఈ మేరకు షాపుల యజమానులు, వ్యాపార సంఘాల ప్రతినిధులతో పాటు హైడ్రా, జీహెచ్ ఎంసీ, ఫైర్, విద్యుత్ శాఖల అధికారులతో శనివారం హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు సమావేశమయ్యారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలను వివరించారు. అగ్ని ప్రమాదాల నేపథ్యంలో జీహెచ్ ఎంసీ, ఫైర్, పోలీసు విభాగాలతో హైడ్రా తనిఖీలు చేసి 9 షాపుల వరకూ సీజ్చేసిన విషయం విధితమే. నెల రోజులు గడువు కావాలని పలు వ్యాపార సంఘాలు, దుకాణదారుల నుంచి వచ్చిన విజ్ఞప్తిని సమావేశం పరిగణనలోకి తీసుకుంది. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తామని పేర్కొంటూ ఆ 9 షాపుల వారి నుంచి అఫిడవిట్లు తీసుకున్నాక వ్యాపారాలకు అనుమతివ్వాలని సమావేశం నిర్ణయించింది. భవిష్యత్తులో పొరపాటు జరిగితే ఉపేక్షించరాదని పేర్కొంది.

-అవగాహన కార్యక్రమాలు..

పాతబస్తీ, బేగంబజార్, ట్రూప్ బజార్, మదీన సెంటర్ ఇలా ముఖ్యమైన వ్యాపార సముదాయాలున్న ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించి అందిరిలో చైతన్యం తీసుకు వస్తామని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు తెలిపారు. హైడ్రా, జీహెచ్ ఎంసీ, ఫైర్ విభాగాలతో కలిసి ఫైర్ సేఫ్టీ నిబంధనలు రూపొందిస్తున్నామన్నారు. కరపత్రాలలో ఈ నిబంధనలను ప్రచారం చేస్తామన్నారు. వ్యాపార సముదాయాలు, దుకాణాలు ఉన్న చోట సమావేశాలు ఏర్పాటు చేసి అందరిలో ఫైర్ సేఫ్టీకి ఎలాంటి చర్యలు తీసుకోవాలో అవగాహన కల్పిస్తామన్నారు. ఒక వేళ అగ్ని ప్రమాదం జరిగితే అందులో ఉన్న వారు సులభంగా బయటకు వచ్చేలా కారిడార్లు, మెట్ల దారులు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. వస్త్రాలు, ప్లాస్టిక్ వస్తువులు, పెయింట్, ఆయిల్, కెమికల్ డబ్బాలు, యాసిడ్ నిలువలు, టైర్లు, ఫైబర్ వస్తువులు, ఫోమ్ ఇలా మండే స్వభావం ఉన్న వస్తువుల నిలువలు ఎక్కువ మొత్తంలో లేకుండా దుకాణదారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గతంలో జరిగిన అగ్ని ప్రమాదాల వీడియోలను ప్రదర్శించి.. కారణాలను వివరించారు.

-సెల్లార్లను గోదాములు చేయవద్దు..

సెల్లార్లను ఆయా షాపుల వారు గోదాములుగా మార్చవద్దని హైడ్రా కమిషనర్ సూచించారు. పై అంతస్తుల్లో ప్రమాదం జరిగినా కిందకు దిగి వెళ్లడానికి వీలుంటుందని.. సెల్లార్లలోనే ప్రమాదం జరిగితే అగ్గిలో దూకే పరిస్థితి ఎదురౌతుందని హెచ్చరించారు. సెల్లార్ల నిండా స్టాక్ పెట్టి వాటిని కాపాడే క్రమంలో గ్రిల్స్ ఏర్పాటు చేయడం.. వాటికి తాళాం వేయడంతో నాంపల్లి ఘటనలో ఐదుగురు మృతికి కారణమైందన్నారు. ఇటీవల తనిఖీల్లో ప్రమాదకరంగా నిలువలు సెల్లార్లలో గమనించామని.. అందుకే సీజ్ చేయడం జరిగిందన్నారు. సెల్లార్లను వాహనాల పార్కింగ్ కోసమే వినియోగిస్తే.. ట్రాఫిక్ జామ్లు తగ్గడంతో పాటు.. కొనుగోలుదారులకు ఎంతో ఊరటగా ఉంటుందన్నారు.

? అకస్మాత్తుగా మంటలు వ్యాపిస్తే ఆటోమేటిక్గా ఆర్పేవ్యవస్థ (వాటర్ స్ప్రింక్లర్లు) ఉండాలి. స్మోక్ డిటెక్టర్లు, ఫైర్ ఎక్స్టింగ్విషర్లు ఉండడమే కాదు.. వాటి నిర్వహణ సరిగా ఉండాలి.

? నాణ్యమైన విద్యుత్ వైర్లనే వినియోగించాలి. అలాగే మీరు తీసుకున్న విద్యుత్ పవర్ సామర్థ్యానికి మించి వినియోగిస్తే.. ట్రిప్ అయి ప్రమాదాలకు ఆస్కారం ఏర్పడుతుంది.

? పవర్ సప్లైతో పాటు.. సరఫరా ప్యానెల్స్ ఏర్పాటు చేసిన చోట ఒక వేళ నిప్పు రవ్వలు పడినా మంటలు వ్యాపించకుండా.. కింది భాగంలో కంకరతో చాంబర్లు ఏర్పాటు చేయాలి.

? విద్యుత్ లైట్లు, వైర్లకు చేరువలో వస్తువులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

? కింద వ్యాపారాలు, పై అంతస్తుల్లో నివాసాలున్న చోట మరింత అప్రమత్తంగా ఉండాలి.

? ఎలక్ట్రానిక్ ఛార్జింగ్ పాయింట్లు పెట్టినప్పుడు, ఏసీలు వినియోగిస్తున్నప్పుడు విద్యుత్ వినియోగం పెరుగుతుందని.. ఆ విధంగా సామర్థ్యాన్ని పెంచుకోవాలి.

? మదీన, బేగంబజార్ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అగ్నిమాపక వాహనం వెళ్లే విధంగా అక్కడి స్థానికులు జాగ్రత్తలు తీసుకోవాలి.

? సెల్లార్లలో వాచ్మ్యాన్ల కుటుంబాల నివాసాలుండకూడదు. వంటలకు సంబంధించి క్యాంటిన్లు పెట్టరాదు.

# ఉపాధి హక్కు పై మోడి కుట్ర ,33 కోట్ల మంది కూలీల పై ప్రభావం

## మహిళా సంఘం జాతీయ కార్యదర్శి వెలుగు వనిత,సంపంగి పద్మ ఆధ్వర్యంలో సంగారెడ్డి కలెక్టర్ కార్యాలం ముందు ధర్నా



సంగారెడ్డి జనవరి31:మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడం ద్వారా మోడీ అసలు రూపం బయట పడిందని పిఓడబ్లు జాతీయ కార్యదర్శి వెలుగు వనిత ఆరోపించారు ఉపాధి హామీ పథకాని రక్షించు కుందశీ , ప్రభుత్వ ప్రజా వే తిరేక విధానాలను తీపి కొడుడం నినాదంతో ఈ రోజు జూశీష మహిళా సంఘం జాతీయ కార్యదర్శి వెలుగు వనిత సంపంగి పద్మక్క ఆధ్వర్యంలో జరిగినా ధర్నా కార్యక్రమం లో వెలుగు వనిత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అబివృద్ధి జరిగినప్పుడే అసలైన ప్రయోజనం కల్గుతుంది అనే మహాత్మా గాంధీ కలను సాకారం చెయ్యాలనే సంకల్పం తో నే ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు పెట్టారని ,అందుకు గాను పథకానికి బడ్జెట్ లో నాలుగు శాతం నిధులు కేటాయించారని దీని వల్ల పేదలకు కొంత మేలు జరిగిందని మోదీ అధికార పగ్గాలు చేపటాక ఉపాధి కూలీలా పై కక్ష పెంచుకొని ఈ చట్టానికి కేంద్ర బడ్జెట్ లో నిధులు తగ్గిస్తూ, ఈ ఆర్థిక సంవత్సరం లో 1,37 శాతానికి కుదించారని విమర్శించారు, దానికి అతిక్రమించి 40 శాతానికి పెంచి కాంట్రాక్టు లకు అనుకూలంగా ఉపాధి హామీ పథకాని మార్చారు అని వెలుగు వనిత మండి పడ్డారు మోడీ చట్టానికి ఆధార్ ప్రామాణికమే కాదని సుప్రీంకోర్టు చెప్పినప్పటికీ,ఆధార్ కు అనుసంధానం చేసి కోటి కి పైగా జాబ్ కార్డులు,ఏడు కోట్ల మంది లబ్ధిదారులకు ఉపాధి హామీ నీ రద్దు చేశారని,మోడీ ప్రభుత్వని కి కూలీలంటే అంతా కక్ష ఎందుకని ఆమె ప్రశ్నించారు మహాత్మ గాంధీ ఉపాధి హామీ చట్టాని పునరుదరిశీ చే వరకు ఉద్యమాలు కొనసాగిస్తామన్నారు, మహాత్మా గాంధీ పైగౌరవం ఉంటే ఉపాధి హామీ చట్టానికి రూ 2,50 లక్షల కోట్లు నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు,పద్మ మాట్లాడుతూ వామపక్షాలు ఒత్తిడి మేరకు వచ్చిన న రే గా ను రద్దు చేసి బీజేపీ ప్రభుత్వం పెదాల పొట్టకొటిందని , కొత్త గా తీసుకుని వచ్చిన వీ బీ జీ ఆర్ ఏ ఎం జి చట్టాన్ని రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు,దేశ వ్యాప్తంగా 33 కోట్ల మంది కూలీల హక్కుల ను కలుస్తున్న బీజేపీకి వ్యతిరేకంగా ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు , ఈ ప్రోగ్రామ్ లో సంతోష,ప్రమీల, సంగన్న, సుజాత, రాధ,తదితరాలు పాల్గొన్నారు

# ఆ నేతలంతా సైలెంట్...

గుంటూరు, జనవరి 31, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల వైఖరి వింతగా ఉంది. వైసిపి హయాంలో చాలామంది నేతలు దూకుడుగా ఉండేవారు. సీనియర్లు మౌనంగా ఉండగా.. జూనియర్ లు విచ్చలవిడిగా మాట్లాడేవారు. నిత్యం అనుచిత వ్యాఖ్యలు చేసేవారు. అటువంటి వారంతా ఇప్పుడు మూల్యం చెల్లించుకుంటున్నారు. కేసుల పరంగా ఇబ్బందులు పడుతున్నారు. జైలుకు వెళ్లిన వారు ఉన్నారు. అయితే ఇలా జైలుకు వెళ్లిన క్రమంలో చాలా రోజులుగా రిమాండ్ ఖైదీలుగా ఉండిపోతున్నారు. అటువంటివారు బెయిల్ పై బయటకు వచ్చే క్రమంలో కూటమి ప్రభుత్వంపై దూకుడుగా మాట్లాడుతున్నారు. తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. వారి దూకుడు చూస్తే ఇక ప్రభుత్వంపై గట్టి పోరాటం చేస్తారని అనుకోవచ్చు. అటు తర్వాత వారు ఎందుకో సైలెంట్ అవుతున్నారు. కనీసం మాట్లాడడం లేదు కూడా. అయితే పార్టీ నుంచి ఆశించిన స్థాయిలో వారికి సాయం దక్కకపోవడంతోనే వారు సైలెంట్ అవుతున్నట్లు తెలుస్తోంది.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ముందుగా మాజీ ఎంపీ నందిగాం సురేష్ అరెస్టు అయ్యారు. చాలా రోజులు పాటు ఆయన రిమాండ్ ఖైదీగా ఉన్నారు. చివరకు న్యాయస్థానంలో ఆయనకు బెయిల్ దక్కింది. అయితే సురేష్ మాత్రం ప్రభుత్వం పై ఎటువంటి ఘాటు వ్యాఖ్యలు చేయలేదు. బయటకు మాట్లాడింది కూడా చాలా తక్కువ. అయితే అరెస్టు అయిన మిగతా నేతలు కంటే తన విషయంలో అధిష్టానం పెద్దగా పట్టించుకోవడం లేదన్న ఆవేదన ఆయనలో ఉంది. బెయిల్ పై బయటకు వచ్చిన తర్వాత ఆయన చాలా ఇంటర్వ్యూల్లో మాట్లాడారు. అరెస్టయిన తన కుటుంబాన్ని పట్టించుకోలేదన్న ఆవేదన ఆయనలో కనిపించింది. అయితే నందిగాం సురేష్ విషయంలో జగన్ ఆలోచన వేరేలా ఉంది. జగన్మోహన్ రెడ్డి సైతం ఆయనను పట్టించుకోలేదని అర్థమవుతోంది.వల్లభనేని వంశీ మోహన్ చాలా రోజులు రిమాండ్ ఖైదీగా ఉండిపోయారు. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో టిడిపి నుంచి గెలిచి ఆ పార్టీలోకి ఫిరాయించారు. చంద్రబాబుతో పాటు లోకేష్ లపై విరుచుకుపడ్డారు. అందుకోసమే ఆయనను వైసీపీలో చేర్పించుకున్నారు అన్న రీతిలో విమర్శలు చేసేవారు. దానికి ఇప్పుడు మూల్యం చెల్లించుకున్నారు. జైలులో సుదీర్ఘకాలం రిమాండ్ ఖైదీగా ఉండిపోయారు. ఆరోగ్యం కూడా ఇబ్బందుల్లో పడింది.. బెయిల్ పై బయటపడిన అనంతరం ఆయన నేరుగా జగన్మోహన్ రెడ్డిని కలుసుకున్నారు. ఇక గన్నవరంలో ఆయన యాక్టివ్ అవుతారని.. ప్రభుత్వంపై మునుపటి మాదిరిగా విరుచుకుపడతారని అంతా భావించారు. కానీ ఆయన మాత్రం హైదరాబాద్కు మాత్రమే పరిమితమయ్యారు. కాకాని గోవర్ధన్ రెడ్డి పరిస్థితి కూడా అలానే ఉంది. బెయిల్ పై బయటకు వచ్చిన తర్వాత కేవలం మీడియా ముందు మాత్రమే ఆయన దూకుడుగా ఉంటున్నారు. మిగతా విషయాల్లో మాత్రం పెద్దగా చూసి చూడనట్టుగా ఉన్నారు.తాజాగా మద్యం కుంభకోణంలో అరెస్ట్ అయిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి బెయిల్ లభించింది. దీంతో మీడియా ముందుకు వచ్చిన ఆయన తాను జగన్ కోసమే ఇక్కడి నుంచి బతుకుతానని ప్రకటన చేశారు. గతంలో పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి విషయంలో కూడా అదే జరిగింది. అయితే ఆయన బయటికి వచ్చిన తర్వాత జగన్మోహన్ రెడ్డిని కలవలేదు. మునుపటి దూకుడు కూడా లేదు. మరోవైపు మాజీ మంత్రులు పేర్ని నాని, అంబటి రాంబాబులు తాము రెడ్ బుక్ కు భయపడలేదని చెబుతున్నారు. కానీ లోకేష్ మాత్రం రెడ్ బుక్ లో మూడు పేజీలు అయ్యాయని.. ఇంకా చాలా పేజీలు ఉన్నాయంటూ స్పష్టం చేశారు. ఇది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో భయం పెంచుతోంది. జైలుకు వెళ్లిన వారు నోరు తెరవడం లేదు. అరెస్టుల భయంతో ఉన్నవారు సైలెంట్ గా ఉంటున్నారు. పేర్ని నాని, అంబటి రాంబాబు లాంటి ఒకరిద్దరు మాత్రమే మాట్లాడుతున్నారు. ముఖ్యంగా జైలుకెళ్లి బయటకు వచ్చిన వారు నోరు తెరవడం లేదు. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒక రకమైన సైలెన్స్ కనిపిస్తోంది.

# తమిళ నాట పొలిటికల్ హీట్

చెన్నై, జనవరి 31, (న్యూస్ పల్స్) తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా కొన్ని నెలల సమయమే ఉంది. ఇప్పుడిప్పుడే పొలిటికల్ సమీకరణాలు ఊహించని విధంగా మారిపోతున్నాయి. ముఖ్యంగా హీరో విజయ్ టీవీకే పార్టీపై ఓ అంచనాకు రాలేకపోతున్నాయట ప్రధాన పార్టీలు. మామూలుగా విజయ్ టీవీకే పార్టీకి పూర్తి స్థాయి రాజకీయ నిర్మాణం లేదు. బూత్ స్థాయి కేడర్ లేదు. అనుభవజ్ఞులైన రాజకీయ నేతల బృందం లేదు. విజయ్ తర్వాత చెప్పుకోదగ్గ మాస్ లీడర్ లేదు. అయినా సర్వేలు మాత్రం టీవీకేకు15 నుంచి 20 శాతం వరకు ఓట్ షేర్ వచ్చే అవకాశం ఉందని చెప్పడమే ప్రధాన పార్టీలకు మింగుడుపడడంలేదు.అంతేకాదు ఉత్తర తమిళనాడులో వీసీకే, పీఎంకే ఓట్లలో చీలిక రావడం జరిగితే పెద్ద పార్టీలకూ నష్టం తప్పదని విశ్లేషకులు చెబుతున్నారు. అందుకే డీఎంకే, ఏఐఏడీఎంకే రెండూ జాగ్రత్తగా పరిస్థితిని గమనిస్తున్నాయి. అలాగే కమ్యూనిస్టు ఓట్ల పరంగానూ టీవీకే పార్టీ ప్రభావం కనిపిస్తోందన్న విశ్లేషణలు వస్తున్నాయి. మైనార్టీ ఓటర్లు ఎక్కువగా డీఎంకే వైపే ఉంటారని అంచనా. అయితే క్రిస్టియన్ ఓటర్లలో ఒక వర్గం విజయ్ పట్ల ఆసక్తి చూపుతోందన్న చర్చ జరుగుతోంది. దీనికి తోడు, మొదటిసారి ఓటు వేయబోయే యువత, పట్టణాల్లో సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే యువకులు, విజయ్ సభలకు తండోపతండాలుగా తరలిరావడం కూడా ప్రత్యర్థులకు చెమటలు పట్టిస్తున్నాయి.ఇక్కడే రాజకీయ పార్టీలకు అసలు సవాల్ ఎదురవుతోంది. డీఎంకేకు ఏఐఏడీఎంకేతో రాజకీయంగా ఎలా పోరాడాలో తెలుసు. బీజేపీతో ఎలా వ్యవహరించాలో తెలుసు. కానీ రాజకీయాన్ని ఒక ఈవెంట్లా చూసే ఓ వర్గాన్ని ఎలా ఎదుర్కోవాలో మాత్రం అర్థం కావడం లేదు. కరూర్లో విజయ్ ర్యాలీలో జరిగిన తొక్కిసలాట తర్వాత ఇది స్పష్టంగా కనిపించింది. ఇతర పార్టీల సభల్లో జరిగే ఘటనలపై వెంటనే చర్యలు తీసుకునే ప్రభుత్వం, కరూర్ ఘటనలో మాత్రం రియాక్షన్ చాలా లేట్గా కనిపించింది. కారణం విజయ్ పార్టీపై ఓ అంచనాకు డీఎంకే రాలేకపోవడమే కారణమంటున్నారు విశ్లేషకులు.మామూలుగా విజయ్ సభలకు వచ్చే జనాలు పొలిటికల్ ఇంట్రస్ట్తో రావడంలేదు. ఆయనను చూడడానికి మాత్రమే వస్తున్నారు. దగ్గరగా ఉండాలని, వీలైతే ఫోటోలు, గట్రా తీసుకోవాలన్న ఆరాటంతో వస్తున్నారే తప్ప, మరో కారణం లేదన్నది విశ్లేషకుల మాట. వారి మాటల్లో చెప్పాలంటే విజయ్ సభలు, లీడర్ -క్యాడర్ సంబంధంగా కాకుండా , హీరో -ఫ్యాన్ మధ్య సంబంధమే. అది భావోద్వేగంతో మొదలై, జనసమూహంగా మారుతోంది. విజయ్ రాజకీయాల్లోకి సిద్ధాంతాలతో అయితే రాలేదు. ఒక భావోద్వేగంతో మాత్రమే వచ్చారంటున్నారు విశ్లేషకులు. ఇప్పుడిదే తమిళనాడు రాజకీయాల్లో పెద్ద చర్చ గామారింది. అయితే విజయ్ పార్టీ మాత్రం జనసందోహాన్ని చూసి ఎన్నికల్లో తమదే విజయమని చెబుతోంది. ఇక్కడ మరో ఇంట్రస్టింగ్ పాయింట్, విజయ్ తండ్రి చంద్రశేఖర్ మాటలు. ఓవైపు రాబోయే ఎన్నికల్లో టీవీకే పార్టీదే విజయమని చంద్రశేఖర్ చెబుతునే, కాంగ్రెస్తో కలిస్తే చరిత్ర సృష్టిస్తారని చెప్పడం కొసమెరుపు.కాంగ్రెస్ పార్టీకి గొప్ప చరిత్ర ఉంది, సంప్రదాయం ఉంది, వారసత్వం ఉంది. కానీ ఇతర పార్టీలకు మద్దతు ఇస్తూ వచ్చిందనే కారణంతో క్రమంగా తన రాజకీయ బలం కోల్పోయింది. ఆ కోల్పోయిన శక్తిని తిరిగి కాంగ్రెస్కు ఇవ్వడానికి విజయ్ సిద్ధంగా ఉన్నాడు. కాంగ్రెస్ ముందుకు వచ్చి ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటే, మరోసారి చరిత్ర సృష్టించే అవకాశం ఉందని టీవీకే అధినేత విజయ్ తండ్రి చంద్రశేఖర్ అంటున్నారు.విజయ్ తండ్రి చంద్రశేఖర్ మాటలపై తమిళనాడులో పెద్ద చర్చే జరుగుతోంది. మరోవైపు విజయ్ సినిమాల్లోనే హీరోఅని, రాజకీయాల్లో తాము హీరోలమంటున్నారు అన్నాడీఎంకే అధినేత పళనిస్వామి. కరూర్ ఘటనలో 41మంది చనిపోయారని, వారంతా విజయ్ను చూడటానికి మాత్రమే వచ్చారు కానీ, ఆయన రాజకీయ సిద్ధాంతాలు నచ్చికాదన్నారు పళనిస్వామి. 'అభిమానులు తండోపతండాలుగా రావచ్చు. అలాగని అతను రాజకీయాల్లో హీరో కాదు. జనానికి సేవ చేయాలన్నా, జనం రావాలన్నా నాతోనే సాధ్యం. టీవీకే పార్టీలా నేను పొత్తుల కోసం అటు ఇటు పరుగెట్టడంలేదు.'అన్నాడీఎంకే అధ్యక్షుడు పళనిస్వామి స్పష్టం చేశారు.మొత్తానికి టీవీకే విజయ్ పార్టీ తమిళనాడు రాజకీయాల్లో గెలిచినా, ఓడినా ప్రభావం మాత్రం ఉంటుందని సర్వేలు చెబుతున్నాయి.

మరి చూడాలి పొత్తుల రాజకీయంలో విజయ్ సింగిల్గా దిగుతాడా, మింగిలపుతాడా అన్నది వేచి చూడాలి..!

# అరచేతిలో బడ్జెట్ అప్ డేట్స్...

న్యూఢిల్లీ, జనవరి 31, (న్యూస్ పల్స్) బడ్జెట్ వస్తున్న ప్రతీసారి "నాకేంటి లాభం" అని సామాన్యులు ఎదురు చూస్తుంటారు. ట్యాక్స్ రిలీఫ్లు ఉంటాయా? నిత్యవసర ధరలు పెరుగుదలపై ప్రభావమెంతా..? ఏయే రంగాలకు ఉపశమనం కలుగుతుంది. ఏ రంగాలపై బాదుడు తప్పదు అన్న ఆసక్తి ఉంటుంది. ఈసారి ద్రవ్యోల్బణం నుండి ఉపశమనం లభిస్తుందా లేదా జేబుపై భారం పెరుగుతుందా? అనేదానిపై దేశ వ్యాప్తంగా బడ్జెట్ ప్రసంగం కోసం ఎదురు చూస్తుంటారు. ఈ క్రమంలోనే ఆదివారం ప్రవేశపెట్టనున్న బడ్జెట్ 2026పై అందరి దృష్టి నెలకొంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1, ఉదయం 11 గంటలకు పార్లమెంటులో తన ప్రసంగాన్ని ప్రారంభిస్తారు. ఈ సారి బడ్జెట్పై సామాన్యుల నుంచి వ్యాపారవేత్తల వరకు అందరూ భారీ అంచనాలు పెట్టుకున్నారు.టీవలే జీఎస్టీని కేంద్రం తగ్గించడంతో .. ఇప్పుడు బడ్జెట్లోనూ ఊరటనిచ్చే అంశాలు ఉంటాయని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. గతంలో ఫిబ్రవరి చివరి రోజున బడ్జెట్ ప్రవేశపెట్టారు. కానీ అరుణ్ జైట్లీ ఆ సంప్రదాయాన్ని మార్చి ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశపెట్టారు. అప్పటినుంచి ప్రతి ఏటా ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశపెడుతున్నారు. కానీ ఈసారి దేశచరిత్రలో తొలిసారిగా ఆదివారం నాడు ప్రవేశపెడుతుండడం గమనార్హం. బడ్జెట్ రోజున టీవీలో ప్రత్యక్ష ప్రసారం చూడలేకపోతే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మీ మొబైల్ ఫోన్లోనే బడ్జెట్ను ప్రత్యక్షంగా చూడొచ్చుఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగం పూర్తయిన వెంటనే ప్రభుత్వం బడ్జెట్ను డిజిటల్ ఫార్మాట్లో అందుబాటులో ఉంచుతుంది. మీరు అధికారిక వెబ్సైట్ ఇండియాబడ్జెట్.గవ్.ఇన్ నుంచి సందర్శించి బడ్జెట్ కాపీలను డౌన్లోడ్ చేసుకోవచ్చు. అంతేకాకుండా యూనియన్ బడ్జెట్ మొబైల్ యాప్లో ఖఆఈ ఫార్మాట్లో బడ్జెట్ కాపీలు అందుబాటులో ఉంటాయి. బడ్జెట్కు ముందు, జనవరి 29న పార్లమెంటులో 2026-27 ఆర్థిక సర్వేను సమర్పించారు. ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఆర్థిక వ్యవహారాల శాఖ ఆర్థిక విభాగం రూపొందించిన ఈ సర్వే 2025-26లో ఆర్థిక పనితీరును సమీక్షిస్తుంది.తదుపరి ఆర్థిక సంవత్సరానికి ఒక అంచనాను అందిస్తుంది.

## చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లపై కేసు నమోదు చేయాలి

జగ్గయ్యపేట మండలం తిరుమలగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తిరుపతి లడ్డు కల్తీ అంటూ విష ప్రచారం అంటూ పరిహార పూజలు నిర్వహించారు.

తన్నీరు మాట్లాడుతూ హిందువుల నుండి వైసీపీ పార్టీని ,జగన్మోహన్ రెడ్డిని దూరం చేయటానికి బిజెపి, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు పన్నిన కుట్ర. తిరుమల లడ్డు పవిత్రతను కాపాడాలని అన్నారు.

హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయి వారికి క్షమాపణ చెప్పాలి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేని కూటమి ప్రభుత్వం ప్రజల లో వ్యతిరేకత రావడంతో లడ్డులో కల్తీ అంటూ విష ప్రచారం. తిరుపతి లడ్డు పై అసత్య ప్రచారాలు చేసిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ పై కేసులు నమోదు చేయాలని అన్నారు.

# అమరావతి చట్టబద్ధతకు లైన్ క్లియర్

విజయవాడ, జనవరి 31, ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి చట్టబద్ధతకు లైన్ క్లియర్ అయింది. ఈ ఫైల్కు కేంద్ర హోంశాఖ ఇప్పటికే ఆమోద ముద్ర వేసింది. ఇక న్యాయశాఖ, పట్టణాభివృద్ధిశాఖలతో పాటు మరో రెండు శాఖల అభిప్రాయాలు తీసుకున్న అనంతరం కేంద్ర కేబినెట్ ముందుకు రానుంది అమరావతి రాజధాని బిల్లు. కేంద్ర కేబినెట్ ఆమోదం అనంతరం పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో బిల్లు పెట్టేందుకు మోదీ సర్కార్ సిద్ధమవుతుంది. విభజన చట్టంలో పేర్కొన్న విధంగా రాష్ట్ర రాజధానిగా ఏ ప్రాంతం ఉండాలనేది రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాధికారం. ఇందుకు అనుగుణంగా అమరావతిని ఎంపిక చేసి, 2014లో భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమాలు కూడా జరిగాయి. ఏపీలో పాలనా మార్పుతో జాప్యం జరిగింది. అయితే 2019లో వైసీపీ ప్రభుత్వం రావడంతో అమరావతి పక్కకు పోయి మూడు రాజధానుల అంశం తెరమీదికి వచ్చిందిమళ్లీ 2024లో టీడీపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దీంతో మరోసారి అమరావతిని రాజధానిగా ప్రకటించి పూర్తి స్థాయి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరింది.ఇటీవల జరిగిన అఖిలపక్ష సమావేశంలో కూడా.. ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించాలని టీడీపీ కోరింది. విభజన చట్టం ప్రకారం పదేళ్ల పాటురెండు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉంది. 2024 జూన్ 2తో ఉమ్మడి రాజధాని గడువు ముగియడంతో ఏపీకి ప్రత్యేక శాశ్వత రాజధానిని ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ఏ తేదీ నుంచి అమరావతిని రాజధానిగా ప్రకటించాలో చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర హోం మంత్రిత్వశాఖ కోరింది. 2024 జూన్ 2న హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా గడువు ముగిసినందున..ఆరోజు నుంచే అమరావతిని రాజధానిగా ప్రకటించాలని కేంద్రాన్ని కోరింది రాష్ట్రప్రభుత్వం. దీంతో విభజన చట్టానికి నోడల్ ఏజెన్సీగా ఉన్న కేంద్ర హోం శాఖ అమరావతిని రాజధానిగా ప్రకటించేందుకు చర్యలు మొదలు పెట్టింది. అన్ని కేంద్ర మంత్రిత్వ శాఖల నుంచి హోం శాఖ అభిప్రాయాలు కోరింది.గత ప్రభుత్వం తెచ్చిన మూడు రాజధానుల ప్రతిపాదనతో అమరావతిపై గందరగోళం ఏర్పడింది. దీంతో భవిష్యత్తులో రాజకీయ మార్పులు వచ్చినా రాజధాని మారకుండా ఉండాలంటే పార్లమెంట్ చట్టబద్ధత ఉండాలని భావిస్తోంది కూటమి ప్రభుత్వం. ఈ బిల్లు ఆమోదం పొందితే ఆంధ్రప్రదేశ్ రాజధాని వివాదానికి శాశ్వత పరిష్కారం లభించినట్లే. ఎన్డీఏ ప్రభుత్వానికి ఉభయసభల్లో పూర్తి మెజారిటీ ఉండటంతో బిల్లు ఆమోదం లాంఛనమే. అయితే ఈ బిల్లు పార్లమెంటు ముందుకు వచ్చినప్పుడు...వైసీపీ ఎటువైపు స్టాండ్ తీసుకుంటుంది అనేది ఆసక్తికరంగా మారింది.

# ఆ 26 కులాలకు బీసీ హోదా రద్దు

హైదరాబాద్, జనవరి 31, తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రెడ్డి గాండ్ల సహా 26 ఇతర వెనుకబడిన తరగతుల (బీసీ) కులాలను బీసీ జాబితా నుంచి తొలగించింది. నకిలీ ధృవీకరణ పత్రాలతో రిజర్వేషన్ల దుర్వినియోగాన్ని అరికట్టడమే దీని ముఖ్య ఉద్దేశ్యం. మున్సిపల్ ఎన్నికల్లో ఈ సామాజిక వర్గాల వారు బీసీ రిజర్వేషన్ల కింద పోటీ చేసే అవకాశాన్ని నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.తెలంగాణ ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. రెడ్డి గాండ్ల సహా మరో 26 ఇతర వెనుకబడిన తరగతుల కులాలను ఆ జాబితా నుంచి తొలగించింది. ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ఈ సామాజిక వర్గాల వారు బీసీ రిజర్వేషన్ల కింద పోటీ చేసే అవకాశాన్ని నిలిపివేస్తూ తెలంగాణ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. నకిలీ కుల ధ్రువీకరణ పత్రాలతో రిజర్వేషన్ల దుర్వినియోగాన్ని అరికట్టడమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశం.కొంతమంది అర్హత లేని వారు బీసీ సర్టిఫికెట్లను సులభంగా పొంది, రిజర్వేషన్ల ప్రయోజనాలను అక్రమంగా వాడుకుంటున్నారని ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో, రెడ్డి గాండ్ల కులానికి చెందిన వారికి బీసీ-బి సర్టిఫికెట్లు జారీ చేయడాన్ని వెంటనే నిలిపివేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. గత పదేళ్లుగా నాలుగు జిల్లాల్లో ఈ కులానికి చెందిన వారికి బీసీ సర్టిఫికెట్లు జారీ చేసేవారు. ఇప్పుడు ఆ పద్ధతిని రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఈ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు కూడా స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. బీసీ రిజర్వేషన్ల కింద కేటాయించిన స్థానాల్లో పోటీ చేయాలనుకునే ఈ 26 కులాలకు చెందిన అభ్యర్థులను అనర్హులుగా ప్రకటించాలని ప్రభుత్వం సూచించింది. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అర్హత లేని ఎనిమిది మంది అభ్యర్థులు నకిలీ బీసీ హోదాను ఉపయోగించి వార్డు సభ్యులుగా గెలుపొందినట్లు వెలుగులోకి వచ్చింది. ఇది ఎన్నికల అధికారుల నిర్లక్ష్యాన్ని, అభ్యర్థుల అర్హతలను సరిగ్గా పరిశీలించడంలో ఉన్న లోపాలను బయటపెట్టింది. ఈ క్రమంలోనే ప్రభుత్వం తాజా ఆదేశాలు జారీ చేసింది.తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర చట్టపరమైన ప్రమాణాలకు అనుగుణంగా లేని కొన్ని సామాజిక వర్గాలు రిజర్వేషన్లను దుర్వినియోగం చేస్తున్నాయని ఆ నివేదిక పేర్కొంది. ఈ క్రమంలో సర్కార్ 26 కులాలకు బీసీ హోదాను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది.గాండ్ల కులం వారు సాంప్రదాయకంగా నూనె గింజలు నూరి జీవించేవారు. వీరిని బీసీ-బి వర్గంలో చేర్చారు. అయితే, రెడ్డి గాండ్ల అనే ఉప కులం కూడా ఉంది. వీరిద్దరి వృత్తి ఒకటే అయినా, 'రెడ్డి' అనే పదం వాడకం వల్ల గందరగోళం ఏర్పడుతోందని, దీనిని అడ్డం పెట్టుకుని చట్టబద్ధంగా అర్హత లేని వారు కూడా ప్రయోజనాలు పొందుతున్నారని ప్రభుత్వం అభిప్రాయపడింది.2010లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, మెదక్ జిల్లాల కలెక్టర్లకు రెడ్డి గాండ్ల కులానికి చెందిన వారికి బీసీ సర్టిఫికెట్లు జారీ చేయడానికి అనుమతి ఇచ్చింది. ఇప్పుడు వచ్చిన ఉత్తర్వులు ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నాయి. ఆనాటి నిర్ణయం ఒక పొరపాటు అని, అది దుర్వినియోగానికి దారితీసిందని ప్రస్తుత ఉత్తర్వులు పేర్కొన్నాయి.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, 2014లో బీసీ జాబితాను సమీక్షించారు. అప్పుడు కళింగ, తూర్పు కాపు, గవర వంటి 26 కులాలు ప్రధానంగా ఆంధ్ర ప్రాంతంలోనే ఎక్కువగా ఉన్నాయని, తెలంగాణలో వారికి చెప్పుకోదగ్గ సంఖ్యలో స్థానిక ఉనికి లేదని గుర్తించారు. జీవో 3 (ఎం 3), 2014 ద్వారా వీరిని బీసీ జాబితా నుంచి తొలగించారు. ఈ నిర్ణయాన్ని హైకోర్టు 2016లో సమర్థించింది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో కూడా ఈ కులాలకు రిజర్వేషన్ల ప్రయోజనం కల్పించకూడదని సర్కార్ నిర్ణయించింది.

# ఎర్రవల్లి వర్సెస్ జూబ్లీహిల్స్

హైదరాబాద్, జనవరి 31, తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసులో గురువారం చోటుచేసుకున్న పరిణామాలు అత్యంత వేగంగా, నాటకీయంగా సాగాయి. గురువారం ఉదయం సిట్ అధికారులు నందినగర్లోని కేసీఆర్ నివాసానికి వెళ్లి నోటీసులు అందజేయడంతో మొదలైన ఈ ప్రక్రియ, సాయంత్రానికి కేసీఆర్ ఇచ్చిన ఘాటైన సమాధానంతో కొత్త మలుపు తీసుకుంది. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు హాజరుకావాలని పోలీసులు కోరగా, కేసీఆర్ మాత్రం తన లిఖితపూర్వక సమాధానంలో చట్టపరమైన అంశాలను ప్రస్తావిస్తూ నో చెప్పారు. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల పర్వం చివరి దశలో ఉండటంతో తానే అభ్యర్థులకు బి-ఫారాలు కేటాయించాల్సి ఉందని, అందుకే హాజరుకాలేనని స్పష్టం చేశారు.కేసీఆర్ తన సమాధానంలో కేవలం ఎన్నికల బిజీనే కాకుండా, చట్టంలోని కీలక నిబంధనలను గుర్తు చేశారు. 65 ఏళ్లు దాటిన వ్యక్తులను పోలీస్ స్టేషన్కు పిలవకూడదని, వారి నివాసంలోనే విచారించాలని ఉన్న నిబంధనను ఆయన తన రక్షణ కవచంగా మార్చుకున్నారు. తాను ప్రస్తుతం ఎర్రవల్లి ఫామ్హౌస్లోనే నివసిస్తున్నానని, అక్కడికే వచ్చి విచారించుకోవచ్చని ఆయన ఆఫర్ ఇచ్చారు. దీంతో పోలీసులు ఆయనను జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయానికి రప్పించాలనే ప్రాథమిక ఆలోచనను తాత్కాలికంగా పక్కన పెట్టాల్సి వచ్చింది.కేసీఆర్ ఇచ్చిన సమాధానం కేవలం సమాచారం మాత్రమే కాదు, అందులో లోతైన న్యాయపరమైన అంశాలు ఉన్నాయి. ఆయనను విచారించే స్థలం ఎక్కడ ఉండాలి? విచారణ ఎక్కడ జరపాలి? అనే విషయాలపై స్పష్టత కోసం సిట్ అధికారులు ఇప్పుడు న్యాయ నిపుణుల సలహాలు తీసుకుంటున్నారు. శుక్రవారం విచారణ ఉండదని స్పష్టమైపోయింది. సిట్ ఈ మేరకు కేసీఆర్ కు సమాచారం ఇచ్చింది. అయితే, తదుపరి నోటీసులు ఎప్పుడు ఇస్తారు? అనేది ఇప్పుడు పెద్ద ప్రశ్న. మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఊపందుకునే లోపే విచారణ ముగించాలని ప్రభుత్వం భావిస్తుందా, లేక ఎన్నికల తర్వాతే దీనిపై దృష్టి పెడుతుందా అనేది వేచి చూడాలి.బీఆర్ఎస్ ఈ నోటీసులను రాజకీయ కక్షసాధింపుగా మలిచి సానుభూతి పొందాలని చూస్తుంటే, కాంగ్రెస్ మాత్రం అక్రమాలను బయటపెడుతున్నామనే సంకేతాలను ప్రజల్లోకి తీసుకెళ్తోంది. నామినేషన్ల చివరి రోజైన శుక్రవారాన్ని కేసీఆర్ ఎంచుకోవడం వెనుక, క్యాడర్లో నైతిక బలాన్ని పెంచే ఉద్దేశం కూడా ఉందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. మొత్తానికి, విచారణ వాయిదా పడటం అనేది ప్రస్తుతానికి కేసీఆర్కు తాత్కాలిక ఊరటనిచ్చినప్పటికీ, సిట్ మాత్రం ప తదుపరి నోటీసుల కోసం రంగం సిద్ధం చేస్తోంది.

మరో వైపు కేసీఆర్ తన సమాధానంలో కేవలం రాజకీయ కారణాలనే కాకుండా, చట్టంలోని కీలక నిబంధనలను కూడా ప్రస్తావించారు.సీఆర్పీసీ సెక్షన్ 160ని ఉటంకిస్తూ, దర్యాప్తు అధికారులు సాక్షులను లేదా విచారించాల్సిన వ్యక్తులను ఎక్కడ విచారించాలనే విషయాన్ని గుర్తు చేశారు. 65 ఏళ్లు పైబడిన వాళ్లను దివ్యాంగులను, నివసించే ప్రాంతం కాకుండా ఇతర చోట్ల విచారణ నిమిత్తం పిలవకూడదని చట్టం చెబుతోందని ఆయన తెలిపారు. చట్టం ప్రకారం 65 ఏళ్లు పైబడిన వ్యక్తిని దర్యాప్తు బృందం వారు నివసించే చోటే విచారించాల్సి ఉంటుందని అన్నారు. ఈ నిబంధన మేరకు తనను విచారించాలనుకుంటే సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి గ్రామంలోని తన నివాసానికి రావాలని పోలీసులకు సూచించారు. అధికారుల వీలును బట్టి మరో తేదీని ఖరారు చేయాలని, ముందస్తు నోటీసుతో తన నివాసానికి వచ్చి విచారణ జరపవచ్చని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పని చేశానని, ప్రస్తుతం ప్రతిపక్ష నేతగా ఉన్నానని కేసీఆర్ తన లేఖలో నొక్కి చెప్పారు. ఈ దేశపు బాధ్యతాయుతమైన పౌరుడిగా దర్యాప్తుకు తన పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా దర్యాప్తు సంస్థల అడిగే ప్రశ్నలకు సమాధానమిచ్చేందుకు తాను సిద్ధమని, అయితే అది చట్టం కల్పించే వెసులుబాటు మేరకు తన ఇంట్లోనే జరగాలని ఆయన కోరారు. భవిష్యత్తులో నోటీసులు ఏవైనా ఉంటే తన ఎర్రవల్లి నివాసానికే పంపాలని సూచించారు.

## రైలు కింద పడి ఒకే కుటుంబానికి ముగ్గురు ఆత్మహత్య

మేడ్చల్ ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నారు. చర్లపల్లి ? ఘట్కేసర్ రైల్వే స్టేషన్ మధ్య ఈరోజు తెల్లవారుజామున 2:30 గంటల సమయానికి, రైల్వే ట్రాక్పై మృతదేహాలను చూసి వాకీటాకీ ద్వారా గూడ్స్ రైలు లోకోపైలట్ సమాచారమిచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతులు బోడుప్పల్ ప్రాంతానికి చెందిన పిన్నింటి విజయశాంతి(38), విశాల్ రెడ్డి, చేతన రెడ్డిలుగా గుర్తించారు.

విజయశాంతి తన కూతురు చేతన(ఇంటర్ సెకండ్ ఇయర్), కొడుకు విశాల్ రెడ్డి(ఇంటర్ ఫస్ట్ ఇయర్)లతో కలిసి ఉంటుందని, ఆమె భర్త సురేందర్ రెడ్డి నెల్లూరులో ఉంటున్నాడని పోలీసులు నిర్ధారించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రిజిస్ట్రేషన్ల శాఖలో కీలక మార్పులు

నిజామాబాద్, జనవరి 31, తెలంగాణ రిజిస్ట్రేషన్ల శాఖలో దశాబ్దాల నాటి పాత పద్ధతులకు ప్రభుత్వం స్వస్తి పలికింది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అధికారులు ఎత్తైన గద్దెలపై కూర్చునే సంప్రదాయాన్ని రద్దు చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇకపై అధికారులు సామాన్యుల తరహాలోనే నేలపై టేబుల్, కుర్చీ వేసుకుని విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ప్రజలకు, అధికారులకు మధ్య దూరాన్ని తగ్గించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నారు. అలాగే.. అద్దె భవనాల్లో నడుస్తున్న కార్యాలయాలను తక్షణమే ప్రభుత్వ భవనాల్లోకి తరలించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని అన్ని కేంద్రాల్లో ఇప్పటికే గద్దెలను తొలగించి, సొంత భవనాల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేశారు.తెలంగాణ రాష్ట్ర రిజిస్ట్రేషన్ల శాఖలో దశాబ్దాలుగా కొనసాగుతున్న పాత సంప్రదాయాలకు స్వస్తి పలుకుతూ ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు చేపట్టింది. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఉన్నతాధికారుల హోదాను ప్రదర్శించే గద్దె సంప్రదాయాన్ని రద్దు చేయడంతో పాటు.. అన్ని కార్యాలయాలను ప్రభుత్వ భవనాల్లోకే తరలించాలని నిర్ణయించింది. ప్రజలకు, అధికారులకు మధ్య దూరాన్ని తగ్గించి పారదర్శకమైన పాలన అందించడమే ఈ మార్పుల ప్రధాన ఉద్దేశం.రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సబ్ రిజిస్ట్రార్ కూర్చునే చోట ఒక ఎత్తైన గద్దెను నిర్మించి.. దాని చుట్టూ ఎరుపు రంగు వస్త్రం కప్పడం బ్రిటిష్ కాలం నాటి ఆచారంగా వస్తోంది. డాక్యుమెంట్ల పరిశీలన సమయంలో అధికారులు ఎత్తులో కూర్చోవడం వల్ల సామాన్య ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారనే అభిప్రాయం వ్యక్తమైంది. దీనిపై స్పందించిన రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ రాజీవ్ గాంధీ హన్మంతు, రెండు వారాల క్రితమే కీలక ఆదేశాలు జారీ చేశారు. అధికారులు ఇకపై సాధారణ టేబుల్, కుర్చీ వేసుకుని నేలపైనే కూర్చొని విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని అన్ని కార్యాలయాల్లో ఇప్పటికే ఈ గద్దెలను తొలగించారు.రాష్ట్రవ్యాప్తంగా అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాల వల్ల ఖజానాపై భారీగా భారం పడుతోంది. దీనిని నివారించేందుకు ఇకపై ఏ శాఖా కార్యాలయం కూడా అద్దె భవనాల్లో ఉండకూడదని ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో నిజామాబాద్ అర్బన్, రూరల్, బోధన్, భీమ్‌గల్ వంటి పలు ప్రాంతాల్లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ప్రైవేటు భవనాల్లోనే నడుస్తున్నాయి.

వీటన్నింటికీ ప్రభుత్వ భవనాలను కేటాయించాలని జిల్లా రిజిస్ట్రార్ ప్రసూన ఇప్పటికే కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ భవనాల్లోకి మారడం వల్ల కేవలం అద్దె ఆదా అవ్వడమే కాకుండా.. ప్రజలకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించే వీలుంటుంది. పార్కింగ్ సమస్యలు, వెయిటింగ్ హాల్స్ లేకపోవడం వంటి ఇబ్బందులకు తావుండదు. నిజామాబాద్ అర్బన్ వంటి కొన్ని చోట్ల సాంకేతిక కారణాల వల్ల జాప్యం జరుగుతున్నప్పటికీ.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు వేగంగా సాగుతున్నాయి. రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత సరళతరం చేస్తూ.. డిజిటల్ సేవలపై కూడా ప్రభుత్వం దృష్టి సారించింది. కార్యాలయాల తరలింపు పూర్తయితే సామాన్యులకు సేవలు మరింత వేగంగా అందుతాయని భావిస్తున్నారు.

## హౌసింగ్ కార్పొరేషన్ కు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల బాధ్యత

ఖమ్మం, జనవరి 31, పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోన్న సర్కార్.. డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని భావిస్తోంది. ఈ మేరకు అన్ని డబుల్ బెడ్ రూం ప్రాజెక్టులను తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ పరిధిలోకి బదిలీ చేసింది. అందుకు సంబంధించిన ఉత్తర్వులు తాజాగా జారీ అయ్యాయి.తెలంగాణలోని పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు రేవంత్ సర్కార్ ప్రతిష్ఠాత్మక పథకాలు అమలు చేస్తోంది. ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల గూడు కోసం రూ. 5 లక్షలు ఆర్థిక సాయం చేస్తోంది. అన్ని నియోజకవర్గాల్లోనూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ఊపందుకుంది. మరో రెండు, మూడు నెలల్లో తొలిదశ ఇండ్ల అందుబాటులోకి రానున్నాయి. ఇక రాష్ట్రంలోని డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలపైనా సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు వివిధ ఇంజనీరింగ్ శాఖల పర్యవేక్షణలో ఉన్న అన్ని డబుల్ బెడ్ రూం ప్రాజెక్టులను ఇక నుంచి తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ పరిధిలోకి బదిలీ చేయాలని డిసైడ్ అయింది. ఈ మేరకు రోడ్లు, భవనాల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.ఆయా డబుల్ బెడ్ రూం ఇండ్లను మరింత వేగంగా నిర్మాణాలు చేపట్టే విధంగా.. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించే ప్రక్రియను వేగవంతం చేయడంలో భాగంగా రేవంత్ సర్కార్ ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ముఖ్య కార్యదర్శి జీవో ఎంఎస్ నంబర్ 5ను శుక్రవారం విడుదల చేశారు. గత ప్రభుత్వ హయంలో ఇతర ఇంజనీరింగ్ శాఖలకు అప్పగించిన అన్ని డబుల్ బెడ్ రూం ప్రాజెక్టులను తక్షణమే తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ స్వాధీనం చేసుకోవాలని ఆ ఉత్తర్వుల్లో వెల్లడించారు.ఈ మేరకు అన్ని జిల్లాల్లో ఉన్న డబుల్ బెడ్ రూం ప్రాజెక్టులను ప్రస్తుత ఏజెన్సీల నుంచి సంబంధిత హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్లకు (పీడీలు) బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్లు ఉత్తర్వులు జారీ చేయాల్సి ఉంటుంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రాజెక్టులను బదిలీ చేసే బాధ్యతను జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు అప్పగించారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల పూర్తి, కేటాయింపు ప్రక్రియలో గతేడాది మార్చి 22న విడుదల చేసిన జీవో నంబర్ 33లోని పూర్తి మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ఈ ప్రక్రియపై తదుపరి చర్యలు తీసుకోవాల్సిందిగా హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌తో పాటుగా జీహెచ్‌ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

# డేంజర్ లో మేడిగడ్డ

కరీంగనర్, జనవరి 31, దేశంలోనే అత్యంత ప్రమాదకర స్థితిలో ఉన్న జలాశయాల జాబితాలో తెలంగాణలోని మేడిగడ్డ బ్యారేజీ చేరినట్లు కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో వెల్లడించింది. జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ 2025 తనిఖీల ఆధారంగా దీనిని కేటగిరీ-1 అత్యంత ప్రమాదకరం కింద వర్గీకరించింది. మేడిగడ్డతో పాటు ఉత్తరప్రదేశ్‌లోని లోయర్ ఖజూరి, ఝార్ఖండ్‌లోని బొకారో బ్యారేజీలు కూడా ఈ జాబితాలో ఉన్నాయి. మరమ్మతులు తక్షణమే చేపట్టకపోతే భద్రతకు పెను ముప్పు పొంచి ఉందని కేంద్రం హెచ్చరించింది. దేశవ్యాప్తంగా 50 ఏళ్లు దాటిన డ్యామ్‌లు 1,681 ఉన్నాయని, డ్యామ్ సేఫ్టీ యాక్ట్-2021 ప్రకారం వీటిపై రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించింది.దేశవ్యాప్తంగా ఉన్న జలాశయాల భద్రతపై కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో కీలక గణాంకాలను వెల్లడించింది. తెలంగాణలోని కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన మేడిగడ్డ (లక్ష్మి) బ్యారేజీ దేశంలోనే అత్యంత ప్రమాదకర స్థితిలో ఉన్న మొదటి మూడు డ్యామ్‌ల జాబితాలో చేరడం ఆందోళన కలిగిస్తోంది. లోక్‌సభలో ఎంపీలు అడిగిన ప్రశ్నకు కేంద్ర జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) 2025 వర్షాకాలం తర్వాత నిర్వహించిన తనిఖీల్లో మూడు ప్రధాన జలాశయాలను 'కేటగిరీ-1' (అత్యంత ప్రమాదకరం) కింద వర్గీకరించారు. అందులోతెలంగాణలోని మేడిగడ్డ బ్యారేజీ, ఉత్తరప్రదేశ్‌లోని లోయర్ ఖజూరి డ్యామ్, ఝార్ఖండ్‌లోని బొకారో బ్యారేజీ.ఈ జలాశయాల భద్రత విషయంలో తక్షణమే నివారణ చర్యలు , మరమ్మతులు చేపట్టకపోతే భారీ రిస్క్ పొంచి ఉందని కేంద్రం స్పష్టం చేసింది. మేడిగడ్డ విషయంలో తలెత్తిన లోపాలను సరిదిద్దేందుకు మరియు బ్యారేజీ రక్షణ కోసం ఎన్‌డీఎస్‌ఏ సూచించిన జాగ్రత్తలను యుద్ధ ప్రాతిపదికన అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరింది.డ్యామ్ సేఫ్టీ యాక్ట్-2021 ప్రకారం ప్రతి ఏటా వర్షాకాలం ముందు మరియు తర్వాత జలాశయాల భద్రతను తనిఖీ చేయడం తప్పనిసరి. 2025లో వర్షాకాలం ముందు 6,524 డ్యామ్‌లను, వర్షాకాలం తర్వాత 6,553 డ్యామ్‌లను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. భారతదేశంలో ప్రస్తుతం 50 ఏళ్లు పైబడిన జలాశయాలు 1,681 ఉన్నాయని కేంద్రం తెలిపింది. ఇవి కాలం చెల్లిన నిర్మాణాలు కావడంతో వీటి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.గతంలో మేడిగడ్డ బ్యారేజీలోని పిల్లర్లు కుంగిపోవడం, పగుళ్లు రావడం వంటి ఘటనల నేపథ్యంలో కేంద్ర నిపుణుల కమిటీ పర్యవేక్షణ కొనసాగుతోంది. కేటగిరీ-1 కింద వర్గీకరించడమంటే.. నిర్మాణ పరంగా అది తీవ్రమైన వైఫల్యాలను ఎదుర్కొంటోందని అర్థం. మరమ్మతులలో జాప్యం జరిగితే దిగువన ఉన్న గ్రామాలపై దాని ప్రభావం పడే అవకాశం ఉంటుంది. జలాశయాల నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించకూడదని, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని నిరంతర పర్యవేక్షణ ఉండాలని కేంద్రమంత్రి సూచించారు

# వైకాపా నేతల ప్రత్యేక పూజలు

నరసాపురం పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం రాజగోపాల స్వామి ఆలయంలో వైఎస్ఆర్ సీపి జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరావు ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంకా రవీంద్ర, మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, జడ్పిటిసిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ తిరుపతి లడ్డు ప్రసాదంలో ఎటువంటి జంతువుల కొవ్వు కలవలేదని సిట్ నివేదిక ఇచ్చిందని.ముదునూరి ప్రసాదరాజు అన్నారు.రాజకీయాలకు భగవంతుణ్ణి వాడుకోవడం మంచిది కాదని.రాజకీయంగా జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కోవాలి కానీ భగవంతుని రాజకీయాలకు వాడుకోవద్దని.తిరుపతి లడ్డు ప్రసాదములో జంతువుల కొవ్వు కలిసిందని అసత్య ఆరోపణ చేసిన కూటమి నాయకులకు పశ్చాతాపం కలగాలని అన్నారుఎమ్మెల్సీ వంకా రవీంద్ర మాట్లాడుతూ రాజకీయాల కోసం వెంకటేశ్వర స్వామిని వాడుకోవడం సరికాదని.కు?టమినేతలు మతాల మధ్య కులాల మధ్య గొడవలు పెట్టి రాజకీయం చేయడం సరికాదని.ఇప్పటికైనా కూటమి నేతలు రాజకీయాలు మాని ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని.రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయి విద్య వైద్యం పై దృష్టి సారించండి మతకలహాలు సృష్టించకండని అన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చాగంటి సత్యనారాయణ. దొంగ మురళీ తదుతర నాయకులు పాల్గొన్నారు.

# కక్షతో నోటీసులు ఇస్తున్నారు

హైదరాబాద్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎక్కడ ఉంటాడో తెలిసి కూడా కావాలనే నంది నగర్ నివాసం బైట నోటీసులు అంటించారని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరో?పించారు. 65 ఏళ్లు దాటిన వారిని వాళ్లు ఉంటున్న నివాసం వద్దే విచారించాలన్న నిబంధన తెలిసి కూడా కావాలనే కక్షతో అలా చేశారుని అయన మండిపడ్డారు.

# రంగారెడ్డిలో పీఠం...నీదా... నాదా...

రంగారెడ్డి, జనవరి 31, మున్సిపల్ పీఠం నీదా నాదా అన్నట్లుగా ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటికే ప్రచారం ప్రారంభిం చాయి. జిల్లాలోని వికారాబాద్, తాండూర్, పరిగి, కొడంగల్ మున్సిపాలిటీలు ఉన్నాయి. కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీల నుండి కౌన్సిలర్ పోటీ చేసేందుకు అభ్యర్థుల నుండి పెద్ద మొత్తంలో డిమాండ్ ఉండటంతో ఈ రెండు పార్టీలు టికెట్లు కేటాయించే విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నాయి. నామినేషన్ల ఘట్టం ముగిసిన కూడా ఇంకా ఎవరికీ అధికారికంగా టికెట్లు కేటాయిస్తున్నట్లు చెప్పలేదు. కొన్ని చోట్ల మాత్రం ప్రచారం ప్రారంభించుకోవాలని ఆశావాహులకు సూచిస్తున్నారు.మునిసిపల్ ఎన్నికల్లో బిజెపి, ఎంఐఎం పార్టీలు కూడా తమ బలాన్ని చూపించుకునే ప్రయత్నం చేస్తున్నాయి. గత ఎన్నికల్లో గెలిచిన బిజెపి అభ్యర్థులకు ఈసారి తిరిగి టికెట్ ఇచ్చి గెలిపించుకోవడంతో పాటు జిల్లాలోని నాలుగు మునిసిపాలిటీలో కౌన్సిలర్ సీట్లను ఘనణీయంగా పెంచుకోవాలని బిజెపి అధిష్ఠానం స్థానిక నాయకులను ఆదేశించినట్లు సమాచారం. ఈ మేరకు బిజెపి ప్రయత్నాలు ప్రారంభించింది.

ఇక ముస్లిం ప్రాబల్యం ఉన్న ప్రతి చోట ఎంఐఎం అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకోవాలని ఎంఐఎం అభ్యర్థులు వ్యూహాలు పన్నుతున్నారు. మున్సిపల్ పీఠాన్ని ఆశిస్తున్న ప్రధాన పార్టీలకు మన తోడు తప్పనిసరి అయ్యేలా సీట్లు సాధించాలనే ప్రయత్నంలో ఎంఐఎం నాయకులు ఉన్నారు. వికారాబాద్ మునిసిపల్ చైర్మన్ పీఠం ఈసారి ఎవరు దక్కించుకుంటారనే దానిపై ఓటర్లు తీవ్రంగా చర్చించుకుంటున్నారు. వికారాబాద్ మునిసిపల్ మొత్తం 34 వార్డులు ఉండగా 58, 117 మంది ఓటర్లు ఉన్నారు. 2020లో వికారాబాద్ మునిసిపల్ చైర్మన్ జనరల్ మహిళకు కేటాయించగా ఈ దఫా ఎస్సీ మహిళకు కేటాయించారు. వికారాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ఎస్సీ ఉండటంతో ప్రస్తుతం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ల సన్నిహితుల్లో ఎవరో ఒకరికి ఈ పదవి దక్కనుందని ప్రచారం జరుగుతుంది. చైర్మన్ పదవి దక్కించుకోవడం ఇద్దరూ నాయకులకు సవాలుగా మారిందికాంగ్రెస్ పార్టీ తరఫున చైర్మన్ రేసులో స్పీకర్ కుమార్తె అనన్య ఉన్నట్లు ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చారు. బీఆర్ఎస్ నుండి చైర్మన్ రేస్ లో ఎవరున్నారనే విషయంపై ఇంకా తుది నిర్ణయానికి రాలేదు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్ సతీమణి డాక్టర్ సబిత పోటీలో ఉంటున్నట్లు ప్రచారం జరుగుతున్నా అధికారికంగా ఎక్కడ ప్రకటించడం లేదు. అయితే బిఆర్ఎస్ ప్రకటించే చైర్మన్ అభ్యర్థి ఎవరనే దానిపైనే గెలుపోటములు నిర్ణయించబడతాయని రాజకీయ విశ్లేషకులు చెబుతు న్నారు. 2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వికారాబాద్ బిఆర్ఎస్ చైర్మన్ గిరిని దక్కించుకోగా తదనంతరం చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల కారణంగా చైర్మన్ అభ్యర్థి హస్తం చెంతకు చేరింది.జిల్లాలోని నాలుగు మునిసిపాలిటీలలో తాండూర్ పెద్ద మున్సిపాలిటీ 36 వార్డులు ఉండగా 77,110 మంది ఓటర్లు ఉన్నారు.

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత జరిగిన రెండుసార్లు మున్సిపల్ ఎన్నికల్లో ఇక్కడ మహిళలే చైర్మన్ పీఠంపై కూర్చున్నారు. ఈసారి మాత్రం బీసీ జనరల్ కావడంతో అధికార ప్రతిపక్ష పార్టీల నుండి చైర్మన్ ఆశావాహుల సంఖ్య భారీగా ఉంది. తాండూర్ అసెంబ్లీ నియోజకవర్గం జనరల్ ఉండటంతో అధికార ప్రతిపక్షాల మధ్య ఎప్పుడు రాజకీయ ఆధిపత్య పోరు కొనసాగుతుంది. ఇక్కడ అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్ తో పాటు బిజెపి, ఎంఐఎంల కు కూడా బలమైన క్యాడర్ ఉంది. 2020 మునిసిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పదికి పైగా కౌన్సిల్ స్థానాలు గెలిచి అధికార పార్టీకి చెమటలు పట్టించింది.మునిసిపల్ ఎన్నికలను కూడా ప్రస్తుత ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. గత రెండుసార్లు బీఆర్ఎస్ బల్దియా పీఠాన్ని దక్కించుకోవడంతో ఈసారి కూడా విజయం సాధించి హ్యాట్రిక్ సాధించాలని చూస్తున్నారు. అయితే అధికార కాంగ్రెస్ మాత్రం ఎలాగైనా మునిసిపల్ చైర్మన్ పదవిని అస్తగతం చేసుకోవాలనే పట్టుదలతో ఉన్నారు. కాంగ్రెస్ తరపున చైర్మన్ రేస్ లో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. బిఆర్ఎస్ నుండి మాజీ కౌన్సిలర్ పట్లోళ్ల నర్సింలు, బిజెపి నుండి యు. రమేష్ కుమార్లు పోటీలో ఉన్నారు. వీరిలో చైర్మన్ పీఠం ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సి ఉంది.కొడంగల్ మున్సిపల్ 12 వార్డులు, 27,614 మంది ఓటర్లు ఉన్నారు. ఇక్కడ చైర్మన్ జనరల్ కావడంతో అధికార కాంగ్రెస్ లో పోటీ తీవ్రంగా ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కావడంతో ఎవరు చైర్మన్ అయినా అభివృద్ధి చేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఆశతో అభ్యర్థులు ఉన్నారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ నుండి తాజా మాజీ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి మరోసారి చైర్మన్ పీఠాన్ని ఆశిస్తున్నారు. ఆయన మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి తనయుడు కావడం కొంత కలిసి వచ్చే అవకాశం ఉంది.ఆయనతో పాటు మరో సీనియర్ నాయకుడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా చైర్మన్ పీఠాన్ని బలంగా ఆశిస్తున్నారు. ఈయనకు కూడా రాజకీయ నేపథ్యం ఉంది. ప్రశాంత్ గుప్తా తాత నంద్యాల వెంకటయ్య చిన్నాన్న నందారం సూర్యనారాయణ ఇద్దరు గతంలో కొడంగల్ ఎమ్మెల్యేలుగా పని చేసిన వారే. జగదీశ్వర్ రెడ్డి, ప్రశాంత్ గుప్తులు ఇద్దరు కాంగ్రెస్ వారే కావడంతో అధిష్ఠానం ఎవరి వైపు ముగ్గు చూపుతుందో వేచి చూడాల్సి ఉంది. బీఆర్ఎస్ నుండి చైర్మన్ పోటీలో ఎవరున్నారనే విషయంపై ఇంకా ఓ నిర్ణయానికి రాలేదు.పరిగి మునిసిపాలిటీ ఈసారి బీసీ జనరల్ కు కేటాయించబడింది.

ఈ మునిసిపాలిటీలో 18 వార్డులు ఉండగా 27,614 మంది ఓటర్లు ఉన్నారు. 2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంది. ఈసారి స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఎలాగైనా పరిగి మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలనే పట్టుదలతో ఉన్నారు.

గెలిచే అవకాశం ఉన్న నాయకులకే కౌన్సిలర్ టికెట్లు ఇస్తున్నట్లు స్థానిక నాయకులు చెబుతున్నారు. గెలుపు వ్యూహం లో భాగంగానే చైర్మన్ అభ్యర్థి ఎవరనే విషయాన్ని గోప్యంగా ఉంచి ఎన్నికలకు పోతున్నారు. ఇది ఇలా ఉండగా బీఆర్ఎస్ పార్టీ సైతం రెండోసారి మున్సిపల్ పీఠాన్ని దక్కించుకునేందుకు అన్ని రకాల ప్రయత్నాలు ప్రారంభించింది. బీఆర్ఎస్ చైర్మన్ అభ్యర్థిగా చివన్నోళ భాస్కర్ ను ప్రకటించి ఇప్పటికే ఎన్నికల ప్రచారం ప్రారంభించింది.

# ఆసియా తొలి మహిళ వ్యోమగామి కల్పనా చావ్లా

## -నేడు ఆమె వర్థంతి




అంతరిక్షయానం చేసిన తొలి భారతీయ మరియు ఇండో-అమెరికన్ మహిళ వ్యోమగామిగా చరిత్ర సృష్టించిన కల్పనా చావ్లా కొలంబియా స్పేస్ షటిల్ ప్రమాదంలో మరణించి నేటికి సరిగ్గా 23ఏళ్లు. 2003 ఫిబ్రవరి 1 న అంతరిక్షం నుంచి తిరిగివస్తూ కొలంబియా నౌక ప్రమాదానికి గురికావడంతో అమెతోపాటు మరో ఆరుగురు వ్యోమగాములు ప్రాణాలు కోల్పోయారు. కల్పనా చావ్లా 1962 మార్చి 17 న హరియాణాలోని కర్నాల్‌లో ఓ సాధారణ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. లింగవివక్షతను అధిగమించి తల్లి సహకారంతో ఆమె తన కలలను సాకారం చేసుకున్నారు. కల్పన అంటే ఆలోచన లేదా ఊహ. చిన్ననాటి నుంచే ఆకాశంలో విహరించాలనే కోరికతో కల్పన తన పేరును సార్థకం చేసుకున్నారు. పంజాబ్ ఇంజినీరింగ్ కాలేజీలో ఏరోనాటికల్ ఇంజినీరింగ్ డిగ్రీ పూర్తిచేసిన కల్పనా చావ్లా ఎంఎస్ కోసం 1980లో అమెరికా వెళ్లారు.టెక్సాస్ యూనివర్సిటీలో మాస్టర్స్ డిగ్రీ పూర్తయిన తర్వాత, 1988లో కొలరాడో యూనివర్సిటీ నుంచి ఏరోస్పేస్ ఇంజినీరింగ్‌లో పీహెచ్ పట్టాను స్వీకరించారు. అదే ఏడాది నాసా పరిశోధన కేంద్రంలో చేరిన కల్పన పవర్ లిఫ్ట్ కాంప్యూటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్ విభాగంలో వైస్-ప్రెసిడెంట్‌గానూ బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత నాసాకు వైస్-ప్రెసిడెంట్‌గా సేవలు అందించారు. తొలిసారిగా 1997లో కొలంబియా నౌక ద్వారా అంతరిక్షయానం చేసిన కల్పనా చావ్లా చరిత్ర సృష్టించారు. అంతరిక్షంలో 376 గంటలు గడిపి భూమిచుట్టూ 252 సార్లు పరిభ్రమించి 6.5 మైళ్లు తిరిగారు. అంతరిక్షయానం చేసిన తొలి భారతీయ మహిళగానే కాదు, తొలి ఆసియా మహిళగానూ కల్పన రికార్డులకెక్కారు. 2003 జనవరిలో రెండోసారి అంతరిక్షంలోకి వెళ్లి 16 రోజులు గడిపి 80 ప్రయోగాలను విజయవంతంగా నిర్వహించారు.ఆ తర్వాత యాత్ర ముగించుకుని వస్తుండగా 2003 ఫిబ్రవరి 1 న కొలంబియా వ్యోమనౌక కూలిపోవడంతో ఆమెతోపాటు మరో ఆరుగురు వ్యోమగాములు దుర్మరణం పాలయ్యారు. ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్ జీన్ పియరీ హ్యారీసన్‌ను 1983లో కల్పన వివాహం చేసుకున్నారు. ఆమె గౌరవార్థం తమిళనాడు ప్రభుత్వం కల్పనా చావ్లా పురస్కారాన్ని 2003 నుంచి ఏటా ప్రకటిస్తోంది. దీన్ని వివిధ రంగాల్లో 15 మంది శక్తివంతమైన మహిళకు అందజేస్తుంది. భారతీయ అంతరిక్ష పరిశోధన కేంద్రం 2003లో ప్రయోగించిన మెట్ శాట్‌కు కల్పనా చావ్లా పేరు పెట్టారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందించిన కూటమి కార్యకర్తలు



ఎమ్మిగనూరు జనవరి 31 శనివారం పట్టణ ఎస్సీ కాలనీ నందు ఎన్టీఆర్ భరోసా పథకం కింద అందిస్తున్న పెన్షన్లు ఒకటే నెలలో రెండు పెన్షన్లు అందుకున్న పెన్షన్ దారులు సీఎం చంద్రబాబు నాయుడు గారికి మరియు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి మరియు కూటమి ప్రభుత్వానికిని కృతజ్ఞతలు థాంక్స్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జ్ అంబేద్కర్ తెలుగుదేశం పార్టీ కోపరేట్ టౌన్ బ్యాంకు డైరెక్టర్ కదిరికోట షాలేము మరియు సూరి బూత్ కన్వీనర్లు శ్రీనివాసులు వెంకటేశు వీరేషు, తదితరులు పాల్గొన్నారు

# తాడేపల్లిగూడెంలో వైకాసా నిరసన

తాడేపల్లిగూడెం... చంద్రబాబు, పవన్ కళ్యాణ్ శ్రీవారి లడ్డుపై చేసిన దుష్ప్రచారానికి పరిహారంగా పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో నిరసనగా వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇంచార్జి వడ్డి రఘురామ్ నాయుడు ఆధ్వర్యంలో పట్టణంలో పెద్దఎత్తున వైఎస్సార్ సీపీ శ్రేణుల నిరసన ర్యాలీ నిర్వహించారు. ఆలయంలో కొబ్బరికాయలు కొట్టిన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డి రఘురామ్ నాయుడు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కలియుగ వెంకటేశ్వర స్వామి భక్తులకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ క్షమాపణలు చెప్పాలన్నారు. నోటికొచ్చినట్లుగా లడ్డులో పంది కొవ్వు కలిసిందని హిందువులు మనోభావాలు దెబ్బతినే విధంగా ఈ కూటమి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. పవన్ కళ్యాణ్ సనాతన ధర్మం అని మాట్లాడుతున్నారో సుప్రీం కోర్టు, సీబీఐ, సిట్ లడ్డులో ఏ కల్తీ లేదని రిపోర్ట్ ఇచ్చారో దానికి సమాధానం చెప్పాలన్నారు. మైలు అయిందంటూ గుడి మెట్లు కడిగిన పవన్ కళ్యాణ్ వెంటనే క్షమాపణలు చెప్పి మళ్ళీ రాష్ట్రంలో ఉన్న అన్ని దేవాలయాల మెట్లు కడగాలన్నారు. విష ప్రచారం చేసిన ఈ కూటమి నాయకుల భవిష్యత్తు ఎలా ఉండబోతుందో ఆ భగవంతుడు చూస్తాడన్నారు. ప్రపంచం వ్యాప్తంగా ఉన్న హిందువులు మనోభావాలు దెబ్బతీసే విధంగా ఈ కూటమి ప్రభుత్వం నీచ రాజకీయాలు చేసిందని మండిపడ్డారు.లడ్డులో ఎంత పవిత్రత ఉందో ఈరోజు తేటతెల్లం అయిందన్నారు. పాపం జరిగిందని ప్రజల్ని నమ్మించేందుకు ఆరోజు పవన్ కళ్యాణ్ దేవాలయం మెట్లు క్రింద నుండి పైకి కడిగారని, ఈరోజు అది అబద్ధం అని తేలింది కాబట్టి పైనుండి క్రిందకి పవన్ కళ్యాణ్ తిరుమల మెట్లు కడగాలన్నారు.జగన్మోహన్ రెడ్డి మీద వేసిన బురదని ఆ వెంకటేశ్వర స్వామి వారే కడిగేసారన్నారు.కూటమి నాయకులు చేసిన పాపానికి తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.

# హైదర్ నగర్ లో కాంగ్రెస్ నిరసన

రంగారెడ్డి శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ నేతలు నిరసన వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లి టీపీసిసి లేబర్ సెల్ ప్రెసిడెంట్ నల్ల సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి మహాత్మా గాంధీ పేరు తొలగించినందుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నిరసన చేపట్టింది. దేశ ప్రధాని మోదీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు కాంగ్రెస్ నేతలు. మహాత్మా గాంధీ పేరును తీసేసిన మన దేశ ప్రజల గుండెలో ఉంటారు అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు అమలు చేయడం తో పాటు లేబర్ విధానాలు మార్చడం వారి నియంత పోకడకు నిదర్శనం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక కార్మిక కోడ్ ను వెనక్కి తీసుకునే వరకు కాంగ్రెస్ పార్టీ, కార్మిక సంఘాలతో కలిసి తమ నిరసన కార్యక్రమాన్ని కొనసాగిస్తామని వెల్లడించారు.

## మంజీరా నీరు లీక్స్థానికుల ఇబ్బందులు

హైదరాబాద్ కూకట్ పల్లి జాతీయ రహదారిల మంజీరా వాల్ లీకై నీరు రోడ్డుపై వృథాగా పారుతోంది. ఉదయం నుండి నీరు వృథాగా పారుతున్నా జలమండలి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. నగరంలో నీటి ఎద్దడితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే రోడ్డుపై మంచినీరు వృథాగా పోతోందని మండిపడుతున్నారు. రోడ్డుపై రెండు, మూడు కిలోమీటర్ల మేర నీరు పారడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడి వాహనదారులు ప్రయాణం సాగించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు

# సీబీఐ నివేదికతో కూటమి రాజకీయాల బండారం బహిర్గతం

**భక్తుల మనోభావాలతో ఆటలాడారు,**

**క్షమాపణలు చెప్పాల్సిందే.× దేవుడే వారిని శిక్షిస్తాడు.**

**వైసిపి రైతు విభాగపు రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి.**

తుగ్గలి: తిరుపతి టీటీడీ లడ్డూ వివాదంపై సీబీఐ విచారణ నివేదిక వెలువడిన నేపథ్యంలో అధికార కూటమిపై వైసీపీ నేతలు తీవ్రస్థాయిలో ఎదురుదాడికి దిగారు.లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు కలవలేదని సీబీఐ స్పష్టంగా పేర్కొనడంతో,ఈ మొత్తం వివాదం రాజకీయ దురుద్దేశంతోనే సృష్టించారని వైసీపీ నేతలు ఆరోపించారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ కావాలనే తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు.మండల కేంద్రమైన తుగ్గలిలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి కుమారుడు వైసిపి రైతు విభాగపు రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశ చరిత్రలో దేవుడిని కూడా రాజకీయాలకు వాడుకున్న దుర్బుద్ధి చంద్రబాబుకే సొంతం అన్నారు.టీటీడీ లడ్డులో పంది కొవ్వు కలిసిందంటూ ప్రచారం చేసి భక్తుల విశ్వాసాలను దెబ్బతీశారని,చంద్రబాబు మాట విని దుర్గగుడి మెట్లు కడిగిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు మళ్లీ వచ్చి మెట్లు కడిగి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.గత ఏడాది వరదల సమయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,ఆ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే టీటీడీ లడ్డూ వివాదాన్ని తెరపైకి తెచ్చారని శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు.సీబీఐ రిపోర్ట్ వచ్చిన తర్వాత ఒక్క కూటమి నేత కూడా మాట్లాడలేని పరిస్థితి వచ్చిందన్నారు.టీటీడీ ప్రతిష్టను ప్రపంచ వ్యాప్తంగా తీసుకెళ్లిన ఘనత జగన్ మోహన్ రెడ్డిదేనని స్పష్టం చేశారు.టీటీడీ లడ్డూ అంశంపై చంద్రబాబు,పవన్ నీచ రాజకీయాలు చేస్తున్నారని,సనాతన ధర్మం పేరుతో అపచారం చేసి భక్తుల్లో ఆందోళనలు సృష్టించారన్నారు.సీబీఐ స్పష్టంగా జంతువుల కొవ్వు కలవలేదని తేల్చినా కూడా కూటమి నేతలకు సిగ్గు రావడం లేదని మండిపడ్డారు.చంద్రబాబు,పవన్ కళ్యాణ్ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో చెంపలు వేసుకుని క్షమాపణలు చెప్పాలని,అలిపిరి మెట్లు కడిగినంత మాత్రాన వారికి ప్రాయశ్చిత్తం కాదని వ్యాఖ్యానించారు.చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు.....ఈ సందర్భంగా శనివారం రోజున వైసీపీ నాయకులు,కార్యకర్తల ఆధ్వర్యంలో తుగ్గలిలోని చెన్నకేశవస్వామి వద్ద శ్రీనివాస్ రెడ్డి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తుల మనోభావాలు కాపాడాలని,తప్పుడు ప్రచారాల నుంచి దేవాలయాలను రక్షించాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి తుగ్గలి మోహన్ రెడ్డి,వైసిపి తాలూకా ఐటి అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి,ఎంపీటీసీ రాజు,మాజీ సర్పంచ్ లు పురుషోత్తం, దేవరాజు,వార్డు మెంబర్లు, వైసీపీ సీనియర్ నేతలు,వైసీపీ నాయకులు,కార్యకర్తలు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంబటిని అడ్డుకున్న పోలీసులు. టీడీపీ నేతలు

గుంటూరు జిల్లాలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబును టీడీపీ నేతలు, పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రికత్త చోటు చేసుకుంది. తిరుమల లడ్డూ అంశంపై వైసీపీ చేపట్టిన పాప ప్రక్షాళన పూజా కార్యక్రమంలో పాల్గొనేందుకు అంబటి రాంబాబు గోరంట్లకు వెళ్తుండగా.. ఈ ఘటన జరిగింది. సహనం కోల్పోయిన అంబటి రాంబాబు సీఎం చంద్రబాబుపై బూతులతో రెచ్చిపోయారు. కర్రలు, రాడ్లు పట్టుకుని టీడీపీ కార్యకర్తలు తిరుగుతున్నా.. పోలీసులు మౌనంగా ఉన్నారని మండిపడ్డారు.

# హైదారాబాద్ లో ఫ్యూజీ ఫిల్మ్ కొత్త ప్రొడక్టులు

ఫ్యూజీ ఫిల్మ్ ఇండియా.. హైదరాబాద్ వేదికగా జరుగుతున్న ఐఆర్ఎఐ సదస్సులో సరికొత్త డయాగ్నస్టిక్ ఇమేజింగ్ సొల్యూషన్స్ను ఆవిష్కరించింది. వీటిలో ఎఫ్సిటీ ఐస్ట్రీమ్ సీటీ ప్లాట్ఫారమ్, సోఫినిటీ డిజిటల్ మామోగ్రఫీ ఎఫ్ఆర్, స్మార్ట్ ఎక్స్ ఎసెన్షియల్ ఎక్స్రే సిస్టమ్స్ ఉన్నాయి. హెల్త్కేర్, ఐటీ రంగాల కోసం ఫెనిక్స్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ను కూడా పరిచయం చేసింది. పెరుగుతున్న రోగుల రద్దీని తట్టుకోవడానికి రేడియాలజీ విభాగాలకు ఈ టెక్నాలజీ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపింది. ఏఐ ఆధారిత పనితీరు వల్ల రోగులకు తక్కువ రేడియేషన్ తోనే ఖచ్చితమైన ఫలితాలు వస్తాయని ఫ్యూజీ ఫిల్మ్ పేర్కొంది.

# దానం నాగేందర్ అనర్హత పిటిషన్ పై ముగిసిన స్పీకర్ విచారణ..

హైదరాబాద్ ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత పిటిషన్ పై స్పీకర్ విచారణ ముగిసింది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బీజేపీ పిటిషన్?పై ఫిబ్రవరి 18న విచారించనున్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వాయిదా వేయాలని బీజేపీ కోరింది. ఫిబ్రవరి 8న విచారణకు అవకాశం ఇచ్చారు.

## డిజైన్ ఫర్ డిజైర్.. ఫ్యాషన్ లవర్స్ ని ఆకట్టుకుంటున్న కలెక్షన్

ఫ్యాషన్ ఔత్సాహికులను ఆకట్టుకునే కలెక్షన్తో నగరంలో డిజైర్ డిజైనర్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. బంజారాహిల్స్ లోని తాజ్ కృష్ణా హోటల్లో ఈ ప్రదర్శన ప్రారంభమైంది. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ ఎగ్జిబిషన్ లో పలువురు మోడల్స్ పాల్గొని ఆభరణాలను ధరించి సందడి చేశారు. ఫ్యాషన్ లవర్స్ ఎంతో ఇష్టపడే డిజైనరీ కలెక్షన్తో పాటు డిజైనరీ నగలు, వస్తువులు అందుబాటులో ఉంచుతున్నట్లు నిర్వాహ కురాలు అనితా అగర్వాల్ తెలిపారు. ప్రత్యేకంగా ఆర్టిస్టిక్ వస్తువులు, వెడ్డింగ్ స్పెషల్ కలెక్షన్, స్టైలిష్ వస్తువులు లభిస్తాయని తెలిపారు. వివిధ రాష్ట్రాల్లో ప్రసిద్ధి చెందిన డిజైనర్లు రూపొందించిన వస్తువులు ఇందులో ప్రదర్శిస్తున్నట్లు వెల్లడించారు.

# మైసౌత్దివా 9వ ఎడిషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

దక్షిణ భారతదేశంలోని ప్రముఖ డిజిటల్ ఎంటర్టైన్మెంట్ మరియు లైఫ్స్టైల్ ప్లాట్ఫామ్ మైసౌత్దివా తన 9వ ఎడిషన్ క్యాలెండర్ను హైదరాబాద్లో ఆవిష్కరించింది. ఈ క్యాలెండర్లో శ్రియా శరన్, కేథరిన్ థెరిస్సా, కాజల్ అగర్వాల్, మాళవికా శర్మ, తాన్య హోప్, ఐశ్వర్య కృష్ణ, కుషిత కొల్లాపు, వినాలీ భట్నాగర్, రియా సచ్ దేవ్, కనిక మాన్, పాలక్ అగర్వాల్ భాగమయ్యారు. ఈ సందర్భంగా మైసౌత్దివా ఫౌండర్ మనోజ్ కుమార్ కటోకర్ మాట్లాడుతూ, తొమ్మిదేళ్లుగా ఈ క్యాలెండర్ను తీసుకొస్తున్నామని, 12 మంది కథానాయికలతో కూడిన ఈ క్యాలెండర్ అందరికి నచ్చుతుందనుకుంటున్నానని చెప్పారు. ఈ క్యాలెండర్ ద్వారా కొత్తవారిని మోడల్స్గా పరిచయం

# కుప్పం పర్యటనలో సీఎం చంద్రబాబు




కుప్పం నియోజకవర్గంలో రెండో రోజు పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. బెగ్గిపల్లెలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరించి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం మునెమ్మ అనే వృద్ధురాలికి వృద్ధాప్య పింఛను, చిన్నతాయమ్మ అనే మహిళకు వితంతు పింఛను, వెంకటరామప్పకు వృద్ధాప్య పింఛను అందించారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో ముచ్చటించి వారి బాగోగులు తెలుసుకున్నారు. తనను చూసేందుకు తరలివచ్చిన మహిళలకు సీఎం చంద్రబాబు అభివాదం చేశారు.

# పాయకరావుపేటలో మంత్రి అనిత పర్యటన

అనకాపల్లి పాయకరావుపేట పట్టణంలో హోం మంత్రి అనిత, వీఎమ్ఆర్డీయే చైర్మన్ ప్రణవ్ గోపాల్ పర్యటించారు. వారికి పేట పట్టణ ప్రజలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. మహిళలు అడుగడుగున హారతులతో స్వాగతం పలికారు. .శెట్టి బలిజపేటలో పేటలోమంత్రి ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేసారు.తరువాత పాయకరావుపేట పట్టణంలో గౌతమ్ థియేటర్ కూడలి వద్ద పాయకరావుపేట ప్రధాన రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన చేసారు. ఎన్నికల సమయంలో పాయకరావుపేట ప్రధాన రహదారి విస్తరణ చేస్తానని మంత్రి అనిత హామీ ఇచ్చారు. పాయకరావుపేట గౌతమ్ థియేటర్ జంక్షన్ నుండి వై జంక్షన్ వరకు ఆక్రమణలపై ఉక్కుపాదం మోపారు. రూ..5.25 కోట్ల రూపాయల నిధులతో పాయకరావుపేట ప్రధాన రహదారి విస్తరణ పనులకు శ్రీకారం చుట్టారు. మంత్రి అనిత చొరవతో పాయకరావుపేట ప్రధాన రహదారి విస్తరణ పనులకు నిధులు మంజూరు అయ్యాయి.

# శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయానికి రూ. 90 లక్షల విలువైన వైద్య పరికరాల విరాళం

శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయానికి ముంబైకు చెందిన అల్కెమ్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి మధురిమ సింగ్ రూ. 90 లక్షల విలువైన అత్యాధునిక వైద్య పరికరాలను విరాళంగా అందించారు. శనివారం ఉదయం ఈ పరికరాలను టిటిడి జేఈవో (ఆరోగ్యం ఓ విద్య) డా. ఎ. శరత్ కు అందజేశారు.దాత అందించిన పరికరాలు1. హై ఎండ్ వెంటిలేటర్లు ? 42. పేషెంట్ మానిటర్లు ? 43. హ్యూమిడిఫయర్లు ? 44. హెచ్ఎఫ్ఎన్సీ (హై ఫ్లో నాసల్ కేన్యులా పరికరాలు) ? 4ఈ సందర్భంగా జేఈవో డా. ఎ. శరత్ మాట్లాడుతూ, చిన్నపిల్లల హృదయ చికిత్సలకు ఈ పరికరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. త్వరలో ప్రారంభం కానున్న నూతన చిల్డ్రన్స్ ఆసుపత్రికి అవసరమైన పరికరాలను విరాళంగా అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. అల్కెమ్ ఫౌండేషన్ మరింత అభివృద్ధి సాధించాలని, శ్రీ వేంకటేశ్వర స్వామివారి అనుగ్రహం లభించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శ్రీమతి మధురిమ సింగ్ ను శాలువాతో సత్కరించి, శ్రీ వేంకటేశ్వర స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ రెడ్డి, ఆర్ఎంఓ డాక్టర్ భరత్, అల్కెమ్ ఫౌండేషన్ ప్రతినిధులు, వైద్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పిఎంజే జ్యూవెలర్స్ లో సితార సందడి

నవ్వుల సితార పీఎంజే జ్యువెలర్స్ బ్రాండ్ అంబాసిడర్ ఘట్ట మనేని సితార నగరంలో సందడి చేసింది. హాఫ్–శారీ ఫ్యాషన్ షోలో తళుక్కున మెరిసింది. బంజారాహిల్స్ లో హోటల్ తాజ్ కృష్ణ వేదికగా పీఎంజే జ్యువెలర్స్ ఆధ్వర్యం లో నిర్వహించిన ఆభరణాల ప్రదర్శన నగరవాసులును ఆకట్టుకుంది. ఫిబ్రవరి 2 వరకూ జరిగే ఈ ప్రత్యేక ఎగ్జిబిషన్లో 10,000కు పైగా డిజైనర్ ఆభరణాలు అందుబాటులో ఉన్నాయని చైర్మన్ కుషాల్ కాంకారియా తెలిపారు. నిర్వహించిన ప్రారంభ కార్యక్రమంలో పీఎంజే జ్యువెలర్స్ బ్రాండ్ అంబాసిడర్ ఘట్టమనేని సితార పాల్గొని సందడి చేశారు. ఇదే వేదికగా చిన్నారులతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హాఫ్ శారీ ఫ్యాషన్ షోలో పిల్లలతో పాటు సితార లగ్జరీ డిజైనరీ ఆభరణాలను ప్రదర్శించారు. వివా హాలు, హాఫ్ శారీ వేడుకలు, శుభకార్యాల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఎక్స్పీరియన్స్ జోన్లు, పర్సనలైజ్డ్ స్టైలింగ్, డైమండ్ టెస్టింగ్ జోన్ ఈ ప్రదర్శనకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

## ఒక రోజు ముందుగానే పెన్షన్ పంపిణీ

నెల్లూరు ఒకరోజు ముందుగానే ఏపీలో పెన్షన్ పంపిణీ చేస్తున్నామని మంత్రి నారాయణ అన్నారు. ఏపీలో ప్రతీనెలా ఒకటో తారీఖున పండగ వస్తుందని తెలిపారు. నెల్లూరులో ఆయన పెన్షన్ పంపిణీలో పాల్గొని.. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. నెల్లూరు నగరంలో కాలువలన్నిటినీ ఆధునీకరిస్తున్నామని పేర్కొన్నారు.

# రైలు కింద పడి ముగ్గురు ఆత్మహత్య





చర్లపల్లిఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ల మధ్య ఎంఎంటీఎస్ డౌన్ లైన్‌లో శనివారం తెల్లవారుజామున విషాద ఘటన చోటుచేసుకుంది. రైలు కింద పడి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది. శనివారం ఉదయం సుమారు 2.30 గంటల సమయంలో చర్లపల్లి సెక్షన్ పరిధిలోని కిలోమీటర్ నంబర్ 206/48 వద్ద గూడ్స్ రైలు లోకో పైలట్ వాకీటాకీ ద్వారా సమాచారం అందించారు. రైల్వే పట్టాలపై ఒక పురుషుడు, ఇద్దరు మహిళలు రైలు కింద పడి మృతి చెందినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే ఐపీఎఫ్, చర్లపల్లి, ఏఎస్ఐపీఎఫ్ బిఎస్.రావు, జీఆర్‌పీ సిబ్బంది శ్రీ సాయి ఈశ్వర్ గౌడ్, మాదవ్ (ఎస్ఐ) ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. రైల్వే పట్టాల మధ్యలో మూడు మృతదేహాలు తీవ్ర గాయాలతో పడి ఉన్నట్లు గుర్తించారు. మృతులను బోడుప్పల్, హరితవనం కాలనీకి చెందిన పిన్నింటి విజయ శాంతి రెడ్డి (38), విజయశాంతి రెడ్డి కుమారుడు విశాల్ రెడ్డి, కూతురు చైతన్య రెడ్డి లుగా గుర్తించారు. గూడ్స్ రైలు లోకో పైలట్ సమాచారం ప్రకారం ఇది ఆత్మహత్య ఘటనగా పోలీసులు భావిస్తున్నారు. మృతుల వద్ద ఎలాంటి రైల్వే ప్రయాణ టికెట్లు లేకపోవడంతో పాటు విలువైన వస్తువులు కూడా లభించలేదని జీఆర్‌పీ పోలీసులు తెలిపారు. ఘటన అనంతరం ఆర్పీఎఫ్, జీఆర్‌పీ సంయుక్తంగా జాయింట్ ఆబ్జర్వేషన్ రిపోర్ట్ తయారు చేసి, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై జీఆర్‌పీ సికింద్రాబాద్ క్రైమ్ నంబర్ 57/2026 కింద బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 194 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## 30 శాతంమధ్యంతర భృతి(ఐ ఆర్) ప్రకటించాలి.. ఎస్ టి యు.

రుద్రవరం. ఎస్ టి యుదశల వారి ఉద్యమం లో భాగంగా పిఆర్సి ని ఏర్పాటు చేసి తక్షణం 30 శాతం ఐ ఆర్ ప్రకటించి మేనిఫెస్టో లో పేర్కొన్న మెరుగైన పిఆర్సి మరియు సిపిఎస్ రద్దు తదితర పెండింగ్ బకాయిల విడుదల ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్ల కు ఇచ్చిన హామీల ను ప్రభుత్వం అమలు చేయాలి అని ఎస్ టి యు ఏపీ రుద్రవరం మండల శాఖ ఆధ్వర్యంలో , రుద్రవరం తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ఆదిశేషయ్య కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సిపిఎస్ కన్వీనర్ సుబ్బయ్య మాట్లాడుతూ ఎస్టియుఆధ్వర్యంలో ఫిబ్రవరి -10 న జిల్లా కేంద్రాలలో తలపెట్టిన ధర్నాకు అలాగే ఫిబ్రవరి25 న ఛలో విజయవాడ కార్యక్రమానికి ఉద్యోగులు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ కన్వీనర్ ఎస్ హబీబుల్లా, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గురునాథ్, నరసింహారాజు, జిల్లా కౌన్సిలర్స్ ఉసేనయ్య, అబ్దుల్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగురాళ్లలో ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణీ పాల్గొన్న గురజాల ఎమ్మెల్యే యరపతినేని



పిడుగురాళ్ల, పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణీ కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొని, పిడుగురాళ్ల పట్టణంలోని 29వ వార్డుకు చెందిన వివిధ రకాల పింఛన్ దారులకు పింఛన్లను పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ ఇరువూరి శ్రీనివాసరావు, మున్సిపల్ సిబ్బంది, మరియు సచివాలయ సిబ్బంది, పింఛన్ లబ్ధిదారులు, పిడుగురాళ్ల పట్టణంలోని వివిధ హోదాల్లో వున్న కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత, మహిళలు పాల్గొనటం

## వనపర్తి జిల్లా కొత్తకోట బీసీ బాలికల వసతి గృహంలోవిద్యార్థినుల అస్వస్థత పై ఆందోళన వద్దు



వనపర్తి. విషయం తెలిసి హుటా హుటిన ఆసుపత్రికి చేరుకున్న ఎమ్మెల్యే.విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని నేరుగా తెలుసుకున్న ఎమ్మెల్యే.కొత్తకోట బీసీ బాలికల వసతి గృహంలో అస్వస్థతకు గురైన బాలికల ఆరోగ్య పరిస్థితిపై ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి స్పష్టం చేశారు.అస్వస్థతకు గురైన బాలికలతో ఎమ్మెల్యే నేరుగా మాట్లాడి విషయం తెలుసుకున్నారు.అనంతరం వైద్యులతో వసతి గృహ వార్డెన్స్ తో మాట్లాడి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలి ఆయన సూచించారు

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.

ఎమ్మెల్యే దస్తగిరి పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గులదస్తగిరి అన్నారు. మండల పరిధిలోని బురాన్ దొడ్డి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో శనివారం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పేదలకు సంక్షేమ ఫలాలు దక్కుతున్నాయని ముఖ్యంగా గ్రామీణ స్థాయిలో ఉన్నటువంటి నిరుపేదలకు ప్రభుత్వం వివిధ స్కీముల ద్వారా ఆర్థిక భరోసా కల్పించి గ్రామస్థాయిలో ఉన్నటువంటి నిరుపేదలను లక్ష అధికారులను చేయడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ముందుగా గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే కు గ్రామంలోని టిడిపినాయకులు యువకులు స్త్రీలు ఘన స్వాగతం పలికారు. అనంతరం అర్హులైన లబ్ధిదారుల ఇంటిదగ్గరకు వెళ్లిఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ ను స్వయంగా ఆయన చేతుల మీదుగా 4000 రూపాయలను అందజేశారు. దీంతో అవ్వ తాతల ముఖాల్లో చిరునవ్వులు , ఆనందనీ వెలు విరిసింది. గ్రామంలోని పురవీధుల గుండా అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాణెమ్మ, డిప్యూటీ ఎంపీడీవో మహేశ్వరి, ఏవో శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది, సి బెళగల్ మండల కన్వీనర్ చంద్రశేఖర్ , సింగిల్ విండో అధ్యక్షులు డాక్టర్ చిన్న తిమ్మప్ప, ఎంపీటీసీ సభ్యుడు వీరన్న గౌడ్ , పేమర భీమన్న,గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, ఎంపిటిసి సభ్యులు కృష్ణవేణి, గ్రామ నాయకులు రామ్మోహన్ రెడ్డి, ఆయా గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగిసిన శ్రీ సిద్దేశ్వర స్వామి జాత్ర ఉత్సవాలు.



హోళగుంద మండల కేంద్రంలో స్థానిక కొండ గుహలో స్వయంభువుగా వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామి జాత్ర ఉత్సవాలు శుక్రవారం వసంతోత్సవంతో వైభవంగా ముగిశాయి.ప్రధానంగా చివరి రోజు అయిన శుక్రవారం శ్రీవారి సన్నిధిలో స్వామివారికి ఉదయం నుంచి వంశపారంపర్యం ఆలయ ధర్మకర్త రాజా పంపన్న గౌడ ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే సాయంత్రం స్వామి వారి ఆలయం నుంచి కొట్టురు బసవేశ్వర స్వామి దేవాలయం వరకు స్వామివారి ఉత్సవ విగ్రహ మూర్తులను పూల పల్లకిలో ఉంచి,మేళా తాళతో, సకల వాయిద్యాల నడుమ పురవిధుల గుండా ఊరేగింపుగా తరలి వెళ్లారు.అనంతరం స్థానిక బస్టాండ్ నందు గల కళ్యాణ మంటపంలో స్వామివారి పల్లకిని ఉంచి స్వామివారి ఉత్సవ విగ్రహ మూర్తిని పెద్ద బావికి తీసుకెళ్లి అక్కడ జలభిషేకం చేసి మహామంగల హారతి సమర్పించి తదనంతరం టపాసులు కాల్చి స్వామివారి పూల పల్లకిని అర్చకుల ఇంటికి చేర్చారు.ఈ కార్యక్రమంలో శివశంకర్ గౌడ,అమర గౌడ,సిద్దార్థ్ గౌడ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పోషణకు రూ.10వేలు విరాళం ఇచ్చిన నూతన వధూవరులు




ఏలూరు వివాహాది శుభ కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ ఏదో ఒక మంచి కార్యక్రమం చేయాలనే ఉద్దేశంతో జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన ఇటీవలే వివాహమైన షేక్ అయాన్, పాతీమునిషా దంపతులు రూ. 10వేల రూపాయలను సీతామహాలక్ష్మి వృద్ధుల వికలాంగుల ఆశ్రమానికి అందజేశారు. తమ స్నేహితుడైన తాడువాయి సెక్రటరీ సునీల్ , సిటీ డిజిటల్ నెట్వర్క్ సిటీ కేబుల్ రిపోర్టర్ నాగసూరి బాలసుబ్రమణ్యంల ఆధ్వర్యంలో పదివేల రూపాయలను అందజేయడంపై ఆశ్రమ నిర్వాహకులు జయవరపు శేఖర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఆశ్రమంలో ఉన్నటువంటి వృద్ధులకు ,వికలాంగులకు ఈ నగదు ఎంతో దహదపడుతుందని అన్నారు. ఈ ఆశ్రమంలో 25 మంది ఆశ్రయం పొందుతున్నారని అన్నారు. దాతలు మరింతగా ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. దూత ఉంటే దాతకు కొదవలేదని అన్నారు. షేక్ అయాన్ , పార్టీ మునిషాలను ఆదర్శంగా తీసుకోవాలని శేఖర్ తెలియజేశారు

## సీబీఐ నివేదికతో కూటమి రాజకీయాల బండారం బహిర్గతం

### భక్తుల మనోభావాలతో ఆటలాడారు,క్షమాపణలు చెప్పాల్సిందే.

### దేవుడే వారిని శిక్షిస్తాడు.

### వైసిపి రైతు విభాగపు రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి.

తుగ్గలి: తిరుపతి టీటీడీ లడ్డూ వివాదంపై సీబీఐ విచారణ నివేదిక వెలువడిన నేపథ్యంలో అధికార కూటమిపై వైసీపీ నేతలు తీవ్రస్థాయిలో ఎదురుదాడికి దిగారు.లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు కలవలేదని సీబీఐ స్పష్టంగా పేర్కొనడంతో,ఈ మొత్తం వివాదం రాజకీయ దురుద్దేశంతోనే సృష్టించారని వైసీపీ నేతలు ఆరోపించారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ కావాలనే తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు.మండల కేంద్రమైన తుగ్గలిలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి కుమారుడు వైసిపి రైతు విభాగపు రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశ చరిత్రలో దేవుడిని కూడా రాజకీయాలకు వాడుకున్న దుర్బుద్ధి చంద్రబాబుకే సొంతం అన్నారు.టీటీడీ లడ్డులో పంది కొవ్వు కలిసిందంటూ ప్రచారం చేసి భక్తుల విశ్వాసాలను దెబ్బతీశారని,చంద్రబాబు మాట విని దుర్గగుడి మెట్లు కడిగిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు మళ్లీ వచ్చి మెట్లు కడిగి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.గత ఏడాది వరదల సమయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,ఆ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే టీటీడీ లడ్డూ వివాదాన్ని తెరపైకి తెచ్చారని శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు.సీబీఐ రిపోర్ట్ వచ్చిన తర్వాత ఒక్క కూటమి నేత కూడా మాట్లాడలేని పరిస్థితి వచ్చిందన్నారు.టీటీడీ ప్రతిష్టను ప్రపంచ వ్యాప్తంగా తీసుకెళ్లిన ఘనత జగన్ మోహన్ రెడ్డిదేనని స్పష్టం చేశారు.టీటీడీ లడ్డూ అంశంపై చంద్రబాబు,పవన్ నీచ రాజకీయాలు చేస్తున్నారని,సనాతన ధర్మం పేరుతో అపచారం చేసి భక్తుల్లో ఆందోళనలు సృష్టించారన్నారు.సీబీఐ స్పష్టంగా జంతువుల కొవ్వు కలవలేదని తేల్చినా కూడా కూటమి నేతలకు సిగ్గు రావడం లేదని మండిపడ్డారు.చంద్రబాబు,పవన్ కళ్యాణ్ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో చెంపలు వేసుకుని క్షమాపణలు చెప్పాలని,అలిపిరి మెట్లు కడిగినంత మాత్రాన వారికి ప్రాయశ్చిత్తం కాదని వ్యాఖ్యానించారు.

# చదువే భవితకు బంగారు బాట...

- ప్రతి చిన్నారి చదువుకోవాలి.
- బాలల హక్కుల పరిరక్షణకు నిరంతర పోరాటం.
- అవగాహన సదస్సులో ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి బాద్యులు.





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 31(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**నారాయణఖేడ్/చదువే భవితకే బంగారు బాట వేస్తుందని,ప్రతి చిన్నారి చదువుకోవాలని

ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఓంప్రకాష్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఏ.ఖైసర్ అన్నారు.శనివారం వీధి బాలల దినోత్సవం సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలోని విజ్ఞాన్ టాలెంట్ స్కూల్‌లో విద్యార్థుల హక్కులపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ..విద్య బాలల హక్కు అని, విద్యతోనే పిల్లల జీవితాలలో వెలుగులు నిండుతాయని,చదువే సమాజాన్ని సరైన దిశలో నడిపించే శక్తి అని పేర్కొన్నారు. బాలలపై ఎలాంటి వివక్ష,బాల కార్మిక వ్యవస్థ ఉండకూడదని, పిల్లలకు విద్య, ఆరోగ్యం,భద్రత వంటి హక్కులు తప్పనిసరిగా కల్పించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు,బాలల హక్కుల పరిరక్షణ కోసం ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం గైనికాడి సురేష్ గౌడ్,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దార్థ పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు...

## సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి. కవిత దేవి




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 31(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**జహీరాబాద్/మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జహీరాబాద్ వారి ఆధ్వర్యంలో స్థానిక సిద్దార్థ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సును సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ శ్ జి. కవిత దేవి నిర్వహించి విద్యార్థులకు ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. సమావేశంలో మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి క్రమశిక్షణతో ఉండాలని, పెద్దలను గౌరవించాలని చక్కగా చదువుకోవాలని చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు నిత్యజీవితంలో చిన్న చిన్న సమస్యలు ఎదురైతే వాటిని అధిగమించడానికి చట్టాలు తోడ్పాడుతాయని సూచించారు,బాలికల పట్ల, మహిళల పట్ల ఎవరైనా దురుసుగా ప్రవర్తించిన, వారు కఠిన శిక్షలకు లోనవుతారని తెలియ జేశారు. విద్యార్థినులకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ గురించి వివరించారు,కార్యక్రమంలో మోటార్ వాహనాల చట్టం,బాల కార్మిక నిరోధక చట్టం, బాల్య వివాహ నిర్మూలన చట్టం ఉచిత న్యాయసేవా సహాయంపై విద్యార్థులకు తెలియజేసారు,మీ చుట్టు బాల్య వివాహ బాధితులు, బాల కార్మికులు ఎక్కడైనా ఉన్నట్లు గుర్తిస్తే స్కూల్ ప్రిన్సిపాల్ కు నేరుగా గాని,1098 కి ఫోన్ ద్వారా గాని తెలుపవచ్చని సూచించారు,సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు,ఏ సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీనివాస్ కన్నా ,ఇస్మాయిలప్ప పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్ రెడ్డి మరియు లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సూపర్వైజర్లు బీఎల్‌వోలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పని చేయాలి... జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 31(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/ఓటర్ల జాబితా సవరణలో భాగంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను నిర్ణీత గడువులో వేగవంతంగా, తప్పిదాలకు తావు లేకుండా పూర్తి చేసేందుకు సూపర్వైజర్లు, బీఎల్‌వోలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేసేలా అన్ని చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు,శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల అధికారులతో కలిసి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎన్నికల అధికారులతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు, శ్రీఓటర్ మ్యాపింగ్‌లో ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా ఈఆర్‌వోలు సమగ్ర పర్యవేక్షణ చేపట్టి, ప్రక్రియ సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు,వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్ణీత గడువులో పూర్తి చేస్తామని తెలిపారు. బీఎల్‌వోలు, సూపర్వైజర్లకు స్పష్టమైన లక్ష్యాలు కేటాయించి, క్షేత్రస్థాయిలో ప్రక్రియ వేగంగా సాగేలా పర్యవేక్షణను మరింత పటిష్టం చేశామని చెప్పారు,ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుండి అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, ఆర్డీఓ రాజేందర్, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# చదువుకో తెలంగాణ మిషన్ పోస్టర్ ఆవిష్కరణ



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జనవరి 31:**చదువుకో తెలంగాణ మిషన్ టెన్త్ క్లాస్ అనే నూతన కార్యక్రమానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ శ్రీకారం చుట్టింది. దీనికి సంబంధించిన పోస్టర్ ను జనసమితి అధినేత కోదండరాం ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే 10 వ తరగతి విద్యార్థులను ప్రోత్సహించడానికి మెరిట్ స్టూడెంట్స్ కు నగదు బహుమతి ఇస్తున్నట్లు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ హైదరాబాద్ హెడ్ భాస్కర్, డీజీఎం వేంకట కృష్ణ తెలిపారు. తార్నాక లోని కోదండరాం నివాసం లో పోస్టర్ ఆవిష్కరణ అనంతరం హెడ్ భాస్కర్ మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఫస్ట్ ర్యాంక్ వచ్చిన విద్యార్థికి 5 లక్షలు, సెకండ్ టాపర్ కు 3 లక్షలు, జిల్లా టాపర్ కు 2 లక్షలు, నియోజక వర్గ టాపర్ 1 లక్ష, మండల స్థాయి టాపర్కు 10,000 నగదు ప్రోత్సాహం ఇస్తున్నట్లు తెలిపారు. 3000 ప్రభుత్వ పాఠశాలల నుండి సుమారు 3 లక్షల మంది పదవ తరగతి పరీక్షలు కు హాజరుకానున్నారనీ తెలిపారు. కోదండరాం మాట్లాడుతూ సుమారు 600 మంది ఈ ప్రైస్ మనీ అందుకునే అవకాశం ఉందని, ఇందుకోసం 2 కోట్ల 2 లక్షల రూపాయలను అందిస్తున్న శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ను అభినందించారు. విద్యార్థుల విద్యాప్రమాణాలు మెరుగుపరచడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డీజీఎం లు మురళి, రాజశేఖర్, డివిజనల్ మేనేజర్ సతీష్, జస్వంత్ కుమార్, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో ఆపరేషన్ స్మైల్ ? చీఎఎ ద్వారా 70 మంది బాల కార్మికులకు విముక్తి: జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

## బాలకారిక వ్యవస్థ నిర్మూలనకు జిల్లా పోలీసుల కట్టుదిట్టైన చర్యలు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

భూపాలపల్లి బాలకార్మికుల నివారణ కొరకు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్ ? చీఎఎ దశలో జిల్లా వ్యాప్తంగా 70 మంది బాలకారికలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చినట్లు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు.

ఈ కార్యక్రమం కోసం 02 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా జనవరి 1 నుండి జనవరి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ స్మైల్ ? చీఎఎ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా 70 మంది బాల కార్మికులను గుర్తించడమైంది అని తెలిపారు.

వారిలో 55 మంది బాలురు, 15 మంది బాలికలు ఉన్నారని వివరించారు. భూపాలపల్లి సబ్ డివిజన్లో మొత్తం 23 మంది బాల కార్మికులు ఉండగా, అందులో బాలికలు 07 ఉండగా, 21 మంది బాలురు ఉన్నారు.

కాటారం సబ్ డివిజన్లో మొత్తం 47 మంది బాల కార్మికులు ఉండగా, అందులో 39 మంది బాలురు, 08 మంది బాలికలు ఉన్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గుర్తించిన మొత్తం 70 మంది బాలకారికలను వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను ప్రమాదకరమైన ప్రదేశాల్లో పనిలో పెట్టుకున్న యజమానులపై కేసులు నమోదు చేసి, బాలకార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని తెలిపారు.14 సంవత్సరాల లోపు గల బాలలను ఎలాంటి పనుల్లోనూ పెట్టరాదని, అలాగే 15 నుండి 18 సంవత్సరాల వయస్సు గల బాలలను ప్రమాదకరమైన పనుల్లో పెట్టడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. బాలకార్మికులుగా ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మన అందరిదని, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. ఎక్కడైనా బాలకార్మికులను పనిలో పెట్టుకున్నట్లు తెలిసిన వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## భక్తులతో కిటకిటలాడిన శనైశ్వర స్వామి దేవాలయం...



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 31(ప్రజాబలం)వికారాబాద్ జిల్లా:**మోమిన్ పేట/మండల పరిధిలోని ఎన్కతల గ్రామంలో వెలసిన శ్రీ శనైశ్వర స్వామి దేవాలయంలో శనివారము శని త్రయోదశి కలిసి రావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు ఉదయం నుండి సాయంత్రం వరకు అధిక సంఖ్యలో విచ్చేసి శనైశ్వర స్వామికి ప్రత్యేక పూజలు తైలాభిషేకాలు నిర్వహించారు,వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు తాగునీటి సౌకర్యము అన్నదానం ఏర్పాటు చేయనైనదని ఆలయ కార్య నిర్వహణ అధికారి నరేందర్ తెలిపారు,ఈకార్యక్రమంలో ఆలయ సిబ్బంది జగన్ తదితరులు పాల్గొన్నారు.

# మీ కుటుంబంలో మనిషిని నన్ను గెలిపించండి

**30వ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని కొట్టం శిరీష రంజిత్ రెడ్డి**







**ఖమ్మం ప్రతినిధి (ప్రజాబలం )** ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికలలో 30 వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని కొట్టెం శిరీష రంజిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారంలో గడపగడపకు కాంగ్రెస్ నినాదంతో ప్రచారంలో ఊరెత్తిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పరిపాలనలో చేపడుతున్న సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికి వివరిస్తూ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ఓటెయ్యాలని ఎదులాపురం మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నెంబర్ వన్ స్థానంలో రాష్ట్రంలోనే రోల్ మోడల్ గా చేస్తానని అభయమిచ్చిన రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీస్సులతో 30 వ వార్డు ను అభివృద్ధివైపు సంక్షేమ వైపు నడిపిస్తానని వారు అభయమిచ్చారు. వార్డు లోని ఓటర్లందరూ కాంగ్రెస్ పార్టీకే తమ యొక్క మద్దతును తెలియజేస్తున్నారని జోరుగా హుషారుగా వందలాది మంది కార్యకర్తలు విస్తృత ప్రచారం చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం నల్లేరు మీద నడకేనని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భూక్య సురేష్ నాయక్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## తొర్రూర్ ను దత్తత తీసుకుంటున్నా మంత్రి పొంగులేటి

మహబూబాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో శనివారం మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి, గారు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలతో కలిసి పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ తొర్రూర్ మున్సిపాలిటీని దత్తత తీసుకుంటున్నా.. అన్నిరంగాలలో అభివృద్ధి చేసే బాధ్యత నాదని అన్నారు. నా పాలేరు నియోజకవర్గంలోని ఏదలాపురంను ఏ విధంగా అభివృద్ధి చేస్తానో అదే విధంగా తొర్రూర్ మున్సిపాలిటీని కూడా అభివృద్ధిలో ఆదర్శంగా చేసి చూపిస్తానని తొర్రూర్ మున్సిపాలిటీ ప్రజలకు హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లు కట్టుకున్న లబ్దిదారులు ఉత్సాహంగా ప్రచారానికి రావడం చాలా ఆనందంగా ఉంది. ఇంతకంటే ఇందిరమ్మ ప్రభుత్వానికి ఇంకేం కావాలి. ఫిబ్రవరి 11న జరిగే ఎన్నికల్లో 2వ వార్డు కాంగ్రెస్, సిపిఐ మిత్రపక్షం బలపరచిన అభ్యర్థి శ్రవణ్ ను గెలిపించండి. ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రిగా అభివృద్ధి చేసే బాధ్యత నాదే అని అన్నారు.

## ఐ విజన్ యూత్ పార్లమెంట్ ఫైనల్స్ విజేతలకు బహుమతులు

హైదరాబాద్ బాబు జగ్జీవన్ భవన్ లో గ్రాండ్ ఫైనల్ ఐవిజన్ యూత్ పార్లమెంట్ -2025 ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరు అయ్యారు. గత నవంబర్ 28 న ఏకకాలంలో 183 ప్రభుత్వ పాఠశాలల్లో యూత్ పార్లమెంట్ 2025 కార్యక్రమం జరిగింది. శనివారం నాడు బంజారా భవన్ లో ఐవిజన్ యూత్ పార్లమెంట్ గ్రాండ్ ఫైనల్ కార్యక్రమం నిర్వహించారు. యూత్ పార్లమెంట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు మెమెంటో సత్కరించారు

# నెమిలి నగరు ఇక్కట్లు



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 31 జనవరి 2026**భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు తలపెట్టిన మీ సమస్య - మా బాధ్యత, ప్రజలతో - ప్రజలకోసం కార్యక్రమములో భాగముగా చుట్టు పెద్ద పెద్ద భవంతులుతో విరాజిల్లుతూ మద్యలో దుర్భర పరిస్థితుల్లో ఉన్న జాతీయ పక్షి పేర వెలసిన నెమిలి నగరు పరిసర ప్రాంతాలలో పర్యవేక్షించడం జరిగినది. పుప్పాలగూడ గ్రామ పంచాయతీగా యున్న సమయము 2006 లో సబితా ఇంద్రారెడ్డి కర కమలముల ద్వారా అరవై గజాల స్థలం పట్టాలు ఇవ్వడం జరిగినది, ఆ ప్రక్కనే రాజీవ్ గృహకల్ప గృహ సముదాయం కట్టడం జరిగినది. అరవై గజాల స్థలంలో ఇండ్లు కట్టుకొని ప్రజలు నివాసం ఉంటున్నను వారికి గానీ రాజీవ్ గృహకల్ప గృహ సముదాయం లోని నివాసితులకు గానీ, మున్సిపాలిటీ కౌన్సిల్ అయి 6 సంవత్సరములు గడిచినను ఇంటి నంబర్ కేటాయించక పోవడం మునిసిపల్ అధికారుల మరియు ప్రజా ప్రతి నిధుల ప్రత్యేకతగా గుర్తించడం జరిగినది మరియు కొన్ని చోట్ల తర తమ బేదం చూపిస్తూ ఖాళీ స్థలాలకు కూడా ఇంటి నంబర్ లు ఇవ్వడం వారి పని తీరుకు నిదర్శనమని



అందుకు గాను సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నెమలి నగర్ నివసితులకు ఇంటి నంబర్ కేటాయించాలని డిమాండ్ చేయడం జరిగినది. అరవై గజాల స్థలం మధ్యలో పిల్లల ఆట స్థలములో అసంపూర్తిగా అమర్చిన ఆట పరికరాల వలన ఒక అబ్బాయికి చేయి, మరొకరికి తలపైన, ఇంకొకరికి కాలు గాయాలు అయినవి, అందుకు గాను సంబంధిత కాంట్రాక్టర్ మరియు అధికారులను బాధ్యతగా తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అరవై గజాల నివాసులు, రాజీవ్ గృహకల్ప గృహ సముదాయం వారు వాడుతున్న రహదారిలో పందులు విహరిస్తూ, కుప్పి తొట్టియిన కారణముగా అందులో నుండే పిల్లలు పెద్దలు వయోజనులు రాక పోకల చేస్తున్నను మునిసిపల్ అధికారులు నిమ్మకు నిరెత్తినట్లు గమ్మున ఉండడం ఇక్కడి ప్రత్యేకత. నల్ల చెరువు, ఫిరంగి నాలా కాలువ అనుసంధాన స్థలం మురికి కుపముగా తయారైందని, సంబంధిత బఫర్ జోన్ స్థలాలు కాస్తా హుష్ కాకి అయ్యినవని స్థానికులు తెలుపుతూ, అక్కడ నుండి రహదారి ఏర్పరిచ్చితే ప్రజలకు బాగుంటుందని అభిప్రాయం వెళ్ళబుచ్చారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక అధ్యక్షులు వంశీ, సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు అశోక్, నివాసులు గోరుకంటి విఠల్, డి.శ్రీనివాస్, వై.ఆంజనేయులు, బాలయ్య, నర్సింహ, జి.ఆంజనేయులు, రామ్ సాగర్, నరేష్ లతో పాటు బి ఆర్ ఎస్ నాయకులు సీతారం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, యాలాల కిరణ్, మహమ్మద్ ఆరిఫ్, సుమనళిని, జై రామ్, భాను చందర్, చెరుకూరి బాలాజీ, నగేష్, హీరా సింగ్ తది తరులు పాల్గొన్నారు.

## పోలింగ్ సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

## ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల జిల్లా, జనవరి - 31 (ప్రజాబలం ప్రతినిధి)**మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, మున్సిపల్ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ శనివారం పూర్తి చేశారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, నోడల్ అధికారులు శ్రీనివాసాచారి, జగన్ మోహన్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, భారతి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

## అమ్మకు అక్షరమాల ద్వారా వయోజన విద్యాభివృద్ధి

## జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 31 :** ప్రభుత్వం చేపట్టిన అమ్మకు అక్షరమాల కార్యక్రమం ద్వారా వయోజన విద్య అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ అన్నారు.జిల్లాలోని హాజీపూర్ మండలం రాపల్లి గ్రామంలో జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్,జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి,లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి,గ్రామపంచాయతీ సర్పంచ్ మిట్టపల్లి రామ్ రెడ్డి లతో కలిసి ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ... అక్షరాలు దిద్ది చదువు నేర్చుకోవడానికి వయసుతో సంబంధం లేదని, 15 నుండి 60 సంవత్సరాల లోపు వారందరూ చదువుకోవాలని,అప్పుడే సమాజంలో గౌరవ స్థానం లభిస్తుందని అన్నారు. ఉల్లాస్ అక్షరాస్యత కేంద్రాలకు నిరక్షరాస్యులు ప్రతి ఒక్కరు రావడమే కాకుండా చదువు నేర్చుకుని 100 రోజుల్లో అక్షరాస్యులుగా తయారు కావాలని, అక్షర వికాసం పుస్తకంలోని 16 చాప్టర్ లను 100 రోజులలో పూర్తి చేయాలని తెలిపారు. వయోజన విద్య నేర్చుకుంటున్న మహిళా సంఘ సభ్యులు అక్షరాస్యతతో కీలక జీవన నైపుణ్యాలు నేర్చుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు జిల్లా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అక్షర కేంద్రం వాలంటీర్లు శిరీష,దాసరి శ్యామల, జె డి ఎం రామచందర్,ఎ పి ఎం వెంకటేష్,సి సి లు మోహన్, కృపవర్ణ, రాజమణి,వి ఓ ఎ లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ తర్వాత సమాజాభివృద్ధికి పాటు పడాలి




**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:**పదవీ విరమణ తర్వాత సమాజాభివృద్ధికి పాటు పడాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ ( టి.ఆర్.టి.ఎఫ్ ) హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్.ఎస్.విజయ భాస్కర్ అన్నారు.శనివారం నాడు పురాన పూల్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల అఫ్జల్ గంజ్ లో ప్రధానోపాధ్యాయులు శ్రీమతి పద్మజా కుమారి పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.పద్మజాకుమారి, శ్రీనివాస్ దంపతులకు శాలువా మెమెంటో తో సన్మానించి అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్.ఎస్.విజయ భాస్కర్ మాట్లాడుతూ పదవీ విరమణ అనేది పెదవీ విరమణ కాదని రిటైర్డ్ అంటే అరిగిపోయిన టైరు లను తిరిగి కొత్త ఉత్సాహం పెంపొందించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బహదూర్ పుర మండల డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పొమ్యానాయక్ విశిష్ట అతిథిగా డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్ కులదీప్ కౌర్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు హరిశంకర్, శివశంకర్, సుచరిత,బబిత, విజయ లక్ష్మి,మోహిద్,బల్వంత్ రెడ్డి,ప్రద్యుమ్న రెడ్డి, జ్యోతి,శైలజ,సదానంద్, సురేందర్,ముఖ్తధర్ తదితరులు పాల్గొన్నారు.పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు రోడ్డు కు ఇరువైపులా పూలతో స్వాగతం పలికారు.సృజన్, వైష్ణవి మెమెంటో తో ఘనంగా సన్మానించారు.పాఠశాల ఇంచార్జి గా జ్యోతి వందన సమర్పణ చేశారు.

## మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

## రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి






**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 31 :** ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు- కలెక్టర్లు, ఈ. ఆర్. ఓ. లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కు ముందు గా చేపట్టిన మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఇందుకుగాను గ్రామ పాలన అధికారులు, ఇతర అధికారులను బూత్ స్థాయి అధికారులకు మ్యాపింగ్ లో సహాయకులుగా నియమించి మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడి వారి పార్టీ నుంచి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని, బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, ఏ ఈ ఆర్ ఓ లు వారికి మ్యాపింగ్ చేయడంలో సహాయ సహకారాలు అందించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జరిగేలా పకడ్బందీగా ప్రక్రియ చేయాలని తెలిపారు.40 సంవత్సరాల లోపల ఉన్న మహిళల మ్యాపింగ్ ను వారి తల్లిదండ్రుల వివరాల ఆధారంగా చేయాలని, బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న ఫారం 6,7,8 దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని, బ్లర్డ్ ఫొటోస్, డబుల్ ఎంట్రీలపై దృష్టి సాధించాలని తెలిపారు.జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ...రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి పరిశీలించడం జరుగుతుందని, బూత్ స్థాయి అధికారులతో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించేలా పర్యవేక్షిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్,మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, ఎన్నికల అధికారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికల బరిలో-219 మంది నామినేషన్



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 31 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** ఆందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో, భాగంగా మొదటి ఘట్టం నామినేషన్ల స్వీకరణ, శుక్రవారంతో పూర్తయింది, బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్, హోరాహోరీ ఒక్కొక్కరు ఒక్కొక్క వినూత్న రీతిలో వచ్చి, నామినేషన్ దాఖలు చేశారు, మూడు రోజులు కొనసాగిన, నామినేషన్ల స్వీకరణలో భాగంగా శుక్రవారం చివరి రోజు తో పాటు, మొత్తం 219, నామినేషన్లు రావడం జరిగిందని, రిటర్నింగ్ ఎన్నికల అధికారులు వెల్లడించారు.....

### వనపర్తి పట్టణంలోని 24 వ వార్డు ప్రజాసంకల్పం కోసం కృషి చేస్తా.

### ఏర్పుల అరుణ బి.ఆర్.ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి.

వనపర్తి వనపర్తి పట్టణంలో 24 వ వార్డు ప్రజల సమస్యలు పరిష్కారం కోసం మేము నిరంతరం పాటు వారి సమస్యలను, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు ప్రభుత్వం నుంచి రావాల్సినటువంటి పింఛన్లు రుణాలను మంజూరు, చేయించడానికి కృషి చేస్తానని ఇంటి స్థలాలు లేనివారికి డబల్ బెడ్ రూమ్ లేని వారికి తాను కృషి చేస్తానని ,వార్డులో ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిగా కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను ఇంటింటికి వెళ్లి అరుణ కోరుతున్నారు .కాలనీలో ఐమాక్స్ లైట్లు వేయిస్తానని ప్రచారంలో దూసుకుపోతున్నారు .కాలనీలోని వృద్ధులు వితంతువులు వికలాంగుల సమస్యలను తెలుసుకుంటూ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎం వెంకటస్వామి తోట బాలరాజు, ఎండి హుస్సేన్ వి రాజశేఖర్ ,జి రవికుమార్, రాంబాబు ,రాఘవేందర్.మహిళలు అలివేల ,అరుణ జయంతి ,మంజుల, గట్టమ్మ వినయ్ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జోరుగా కొనసాగుతున్న ఎన్నికల ప్రచారం

### మంత్రి దామోదర్ రాజా నరసింహా, చేస్తున్న అభివృద్ధి పనులు వివరిస్తూ



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 31 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:**ఆందోల్-జోగిపేట, మున్సిపాలిటీ పరిధిలో(9) వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తుపాకుల మీనా సునీల్ కుమార్, అవార్డు ప్రజలను ఇంటింటికి వెళ్లి వారిని కలిసి ప్రభుత్వం చేస్తున్నటువంటి పనులను,వివరిస్తూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి వర్యులు ఆందోల్- జోగిపేట మున్సిపాలిటీని,అభివృద్ధి పథంలో ముందుకు కొనసాగిస్తున్న సంగతి మీ అందరికీ తెలిసిందే మంత్రి దృష్టికి వచ్చిన ప్రతి ఒక్క సమస్యలను పరిష్కరిస్తూ, ఇంకా ఏమి సమస్యలు ఉన్న ఆందోల్ -జోగిపేట, మున్సిపాలిటీకి ఎన్నో నిధులు కావాలన్నా తీసుకోరావడానికి ఆయన పనులు చేయడానికి సిద్ధంగా ఉన్నారు.వారు చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లడం జరిగింది.పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపిస్తే, కాలనీ తో పాటు ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ లో ఉన్న (20) వార్డులు డెవలప్మెంట్ అవుతుందని ప్రతి గడపగడపకు తిరుగుతూ ఓటర్లకు వివరిస్తూ ముమ్మరంగా ప్రచారం ముందుకు కొనసాగింది,ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుపాకుల సునీల్ కుమార్,కన్నా అనిల్ రాజ్,అప్సర్,బాబా, రెడ్డిపల్లి,శ్రీనివాస్,సుధాకర్,రామచందర్, ప్రమీల,మంజు,వినోద, గౌస్య ,మరియు కాలనీ చెందిన ముఖ్యులు పాల్గొన్నారు....

## ఎన్నికల నిర్వహణలో అప్రమత్తత కీలకం

### పీఓలు, ఏపీఓలకు కలెక్టర్ సూచనలు




**మేడ్చల్ -- మల్కాజ్గిరి జిల్లా జనవరి -31:**తెలంగాణ వ్యాప్తంగా పట్టణ స్థానిక సంస్థలకు సాధారణ ఎన్నికలు-2026 లో భాగంగా ప్రిసైడింగ్ అధికారి , అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణ విధులలో ఏవేని సందేహాలున్న హ్యాండ్ బుక్ ద్వారా, జోనల్ ఆఫీసర్లతో నివృత్తి చేసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సూచించారు.

శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పిఒ, ఎపిఓలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ తరగతులను అర్థం చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై పరిపూర్ణమైన అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనల గురించి స్పష్టంగా తెలుసుకోవాలని సూచించారు. ఇవి బ్యాలెట్ బాక్స్ ఎలక్షన్స్ కాబట్టి చాలా జాగ్రత్తగా వ్యవహారించా లన్నారు. మొత్తం ఓటింగ్ లెక్కలు సరిగ్గా నిర్ధారించుకోవాలని, అందులో ఆడ, మగ ఓటర్ల లెక్కింపులో తప్పులేకుండా రిజిస్టర్ తో పాటు ట్యాలీ అయ్యేలా చూడాలన్నారు. ఎలక్షన్ కమీషన్ ఇచ్చిన ప్రతి ప్రొఫార్మా ముఖ్యమైనదని, అందులో ప్రతి ప్రొఫార్మా పూరించి జాగ్రత్తగా అందించాలన్నారు. ఎవరితోను వాదనలు చేయకుండా ప్రశాంతంగా ఓటింగ్ పూర్తి చేయాలన్నారు. ఏదైన సమస్యాత్మకంగా ఉందనిపిస్తే పోలీసు వారికి, జోనల్ ఆఫీసర్లకు సమాచారం అందించాలన్నారు. పోలింగ్ బూతులలో అవసరమైన మౌలిక సదుపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ నిర్వహణ నోడల్ అధికారి విజయ్ కుమారి, మాస్టర్ ట్రైనర్లు మురళీ, వేణు , పిఓలు, ఎపిఓలు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూంల వద్ద నిరంతర పర్యవేక్షణ



**మేడ్చల్ -- మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జనవరి 31:**మున్సిపాలిటిలు, మున్సిపల్ కార్పొరేషన్ల సాధారణ ఎన్నికల 2026లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మూడుచింతలపల్లి మున్సిపాలిటీలో స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ సెంటర్ ను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పరిశీలించారు.

శనివారం మూడుచింతలపల్లిలోని జగన్గూడలోగల తెలంగాణ మైనారిటి రెసిడెన్షియల్ పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ సెంటర్ ను ఎన్నికల నోడల్ ఆఫీసర్ సాంబశివరావుతో కలిసి అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్ట్రాంగ్ రూంల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలు, కౌంటింగ్ సెంటర్లలో కౌంటింగ్ టేబుళ్ల ఏర్పాటుకు సంబంధించిన అంశాల పై పలు సలహాలు సూచించారు. సెంటర్ల వద్ద తగిన బందోబస్తుతోపాటు స్ట్రాంగ్ రూంల వద్ద నిరంతర పర్యవేక్షణకు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మూడు చింతలపల్లి మున్సిపల్ కమీషనర్ పవన్ కుమార్, మూడుచింతలపల్లి తహసీల్దారు ఇద్రిస్, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 2న ప్రజావాణి రద్దు

**మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జనవరి 31:**మున్సిపల్ ఎన్నికల కోడ్ ఉన్నందున సోమ వారం జిల్లాలో "ప్రజావాణి రద్దు" కలెక్టర్ మను చౌదరి తెలంగాణ వ్యాప్తంగా పట్టణ స్థానిక సంస్థలకు సాధారణ ఎన్నికలు-2026 కు సంబంధించి ఎన్నికల నియమావళి పాటించవలసి ఉన్నందున మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో తేది: 02-02-2026 సోమవారం జరగవలసిన "ప్రజావాణి" ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మను చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించగలరని కలెక్టర్ సూచించారు.

## ఒకే బైకుపై ఐదుగురు మైనర్ల ప్రయాణం.

### తల్లిదండ్రుల సమక్షంలో పోలీసుల కౌన్సిలింగ్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలను తుంగలో తొక్కుతూ, మైనర్లు ప్రమాదకరంగా వాహనాలు నడుపుతున్న ఘటనపై పోలీసులు సీరియస్ గా స్పందించారు. ఒకే ద్విచక్ర వాహనంపై ఐదుగురు మైనర్లు ఎక్కి, మితిమీరిన వేగంతో ప్రయాణిస్తూ తోటి వాహనదారులను భయాందోళనలకు గురి చేసిన ఘటన పోలీసుల దృష్టికి వచ్చింది. దీనిపై స్పందించిన వేములవాడ టౌన్ పోలీసులు, సదరు మైనర్లను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారి తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్కు పిలిపించి, వేములవాడ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ రాజు సమక్షంలో ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించారు.



ఒకే బైక్ పై ఐదుగురు ప్రయాణించడం వల్ల వాహనం అదుపుతప్పే ప్రమాదం ఉందని, ఇది ప్రాణాలకే ముప్పు అని పోలీసులు వివరించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మైనర్లు వాహనాలు నడపడం మోటార్ వాహన చట్టం (ఎం వి యాక్ట్) ప్రకారం నేరమని తెలిపారు. పిల్లల అల్లరిని ఉపేక్షించి వాహనాలు పిల్లలకు ఇస్తే, జరిగే అనర్థాలకు, చట్టపరమైన కేసులకు తల్లిదండ్రులే బాధ్యత వహించాల్సి ఉంటుందని పోలీసులు హెచ్చరించారు. తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు వారికి వాహనాలు ఇవ్వకూడదు. పట్టణంలో రాష్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే ఇకపై కఠిన చర్యలు తీసుకుంటామని, మైనర్లకు వాహనాలు ఇచ్చిన యజమానులు లేదా తల్లిదండ్రులపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని వేములవాడ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ స్పష్టం చేశారు.

## వేములవాడలో రైల్వే లైన్ నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలి.

### తెలంగాణ బీసీ సాధికారిత సంఘం గౌరవాధ్యక్షుడు కొండా దేవయ్య.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం దగ్గరలో రైల్వే స్టేషన్ మరియు రైల్వే లైన్ నిర్మాణం కోసం భూముల కోల్పోతున్న రైతులకు గత పది సంవత్సరాలుగా నష్టపరిహారం రాక రైతులు ఆందోళన చెందుతున్నారు. రైల్వే లైన్ నిర్మాణం కొరకు భూముల కోల్పోయిన కొంతమంది రైతులకు మాత్రమే నష్టపరిహారం ఇవ్వడం జరిగిందని మిగిలిన రైతులకు 10 సంవత్సరాలుగా నష్టపరిహారం అందలేదని, రాజన్న ఆలయం దగ్గర రైల్వే స్టేషన్ నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న రైతులకు నేటికీ నష్టపరిహారం ఇవ్వకుండా ప్రభుత్వం అన్యాయం చేస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మార్కెట్ ధర ప్రకారం రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

రైల్వే స్టేషన్, రైల్వే లైన్ నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న రైతులు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను, కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను, ఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి వద్దకు వెళ్లి పార్లమెంట్లో కలిసి రైతుల ఆవేదనను వెలుబుచ్చిన నేటికీ రైతులకు నష్టపరిహారం అందలేదని రైతులు పేర్కొన్నారు. రైతుల భూములు గెజిట్ బ్లాక్ లో ఉన్నందున అమ్ముకోవడానికి గాని, ఇతర కుటుంబ సభ్యులకు రిజిస్టర్ చేయడం గాని జరగడంలేదని, ప్రభుత్వ నష్టపరిహారం ఇవ్వని ఎడల రైతులు అట్టి భూములను అమ్ముకునే హక్కు కల్పించి గెజిట్ బ్లాక్ నుండి తీసివేయాలని రైతుల పక్షాన కుండా దేవయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## గౌని రాజ్ కుమార్ నామినేషన్ దాఖలు...



**జహీరాబాద్ ప్రతినిధి జనవరి 31(ప్రజాబలం)సంగారెడ్డి జిలా :**జహీరాబాద్/మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 14వ వార్డు నుంచి గౌని రాజ్ కుమార్ శుక్రవారం నామినేషన్ వేశారు.ఈ సందర్భంగా గౌని రాజ్ కుమార్ మాట్లాడుతూ తనను గెలిపిస్తే వార్డు అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని, 14 వ వార్డు ప్రజలు మార్పును కోరుకుంటున్నారని అన్నారు,అదేవిధంగా కులమతాలకు అతీతంగా వార్డు అభివృద్ధికి పాటుపడతానాన్ని,అంతేకాకుండా వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా కాలనీ అభివృద్ధికోసం,యువత భవిష్యత్తు కోసం ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని అతను తెలిపారు,కావున వార్డు ప్రజలందరూ నన్ను ఆశీర్వదించాలని గౌని రాజ్ కుమార్ కోరారు.



## పత్రాలు లేని వాహనాలు సీజ్..

### చేసిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య.

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 31(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**జహీరాబాద్/స్కూల్ విద్యార్థుల ప్రాణాలకు రక్షణ ఎక్కడా అనే శీర్షిక పై ప్రజా వాయిస్ లో జనవరి 29 వ తేదీ గురువారం నాడు వచ్చిన ప్రచురణ వార్త కథనాన్ని స్పందించిన జహీరాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య సంబంధిత అధికారి శనివారం నాడు ఫిట్నెస్ లేని స్కూల్ బస్సులను, ఓమ్ని వ్యాన్లను ఆర్టీవో ఉక్కు పాదం మోపి ప్రతి ప్రవేట్ స్కూల్ బస్సులను, ఓమ్నిలను, వ్యాన్లను స్వయంగా వారే రంగంలోకి దిగి ప్రైవేట్ స్కూల్ లకు సంబంధించిన ఫిట్నెస్ లేని వ్యాన్లను ఓమ్నిలను బస్సులకు సంబంధించిన పేపర్లను, డ్రైవింగ్ లైసెన్స్, వాటి పత్రాలను శూన్యంగా పరిశీలించి అనుమతులు లేని రెండు వాహనాలను మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య (ఆర్టీవో) సీజ్ చేయడం జరిగిందని తెలిపారు..

# ముస్లిం మైనార్టీ ఓబీసీ పకీర్ల సంక్షేమం కోసం ఆర్థిక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి.

## ఆల్ ఇండియా ఫస్ పంచ్ ముస్లిం ఓబీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జాంగిర్ పాషా.



**వేములవాడ టౌన్,(ప్రజాబలం),** శనివారం రోజున వేములవాడ పట్టణంలోని బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో ఉదయం నిర్వహించిన ముస్లిం మైనార్టీ బీసీ పకీర్ల సమావేశానికి ఆల్ ఇండియా పస్ పంచ్ ముస్లిం ఓబీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జాంగిర్ పాషా ముఖ్యఅతిథిగా హాజరైనాడు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ బీసీ పకీర్ల సంక్షేమం కోసం రాష్ట్రస్థాయిలో ప్రత్యేక ఆర్థిక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, పాలకమండలిని నియమించి తగిన నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండా దేవయ్య మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ బీసీ ఫకీర్లు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్య, ఉపాధి రంగాలలో తీవ్రంగా వెనుకబడి ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రకటించిన 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేస్తే, ముస్లిం బీసీ ఫకీర్ల లాంటి బలహీన వర్గాలకు గణనీయమైన లబ్ధి చేకూరుతుందన్నారు. రిజర్వేషన్లు ఈ రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర, జాతీయ పార్టీల ఎంపీలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాల ఇన్చార్జి పొలాస నరేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు పది లక్షల మంది ముస్లిం బీసీ ఫకీర్లు ఉన్నారని, వీరికి చెందిన 36 కులవృత్తులు రోజురోజుకు అంతరించిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి కరువై జీవనోపాధి కష్టంగా మారిందని, అట్టి కుటుంబాలు ఆర్థిక సంక్షేమముతో చితికి పోతున్నాయని అన్నారు. ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్లో తగిన నిధులు కేటాయించి కుల వృత్తులను కాపాడాలని, వారికి పూర్వ వైభవం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో జాంగిర్ భాషను బిసి నేతల కొండ దేవయ్య పటేల్, పొలాస నరేందర్ ఘనంగా శాలువాతో సన్మానించారు.

ఈ సమావేశంలో ముస్లిం మైనార్టీ బీసీ ఫకీర్ల నేతలు మహమ్మద్ లాల్, చాంద్, లారు లల్లు, హైదర్, సల్మాన్, అప్సర్, మహమ్మద్ షఫీ, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్‌తో గ్రామీణ క్రీడలకు ఊపు

## మండల స్థాయి క్రీడలు ప్రారంభం

**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి జనవరి 31(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం మర్పల్లిగ్రామీణ యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలు మండల కేంద్రంలో శనివారం జోరుగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉర్దూ మీడియం కార్యాలయ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన మండల స్థాయి క్రీడలను ఇంఛార్జి ఎంపీడీఓ శ్రీనివాస్, మర్పల్లి సర్పంచ్ రామేశ్వర్ కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంఛార్జి ఎంపీడీఓ శ్రీనివాస్ ,సర్పంచ్ రామేశ్వర్ మాట్లాడుతూ, సీఎం కప్ క్రీడల ద్వారా గ్రామీణ ప్రాంతాల యువతకు నూతన ఉత్సాహం కలుగుతోందన్నారు. క్రీడలు కేవలం వినోదానికే కాకుండా యువతను క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, పోటీ భావన వైపు నడిపిస్తాయని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయికి ఎదగడానికి సీఎం కప్ దోహదపడుతుందని తెలిపారు.





, మండల స్థాయిలో క్రీడల నిర్వహణతో యువతలో క్రీడల పట్ల ఆసక్తి మరింత పెరుగుతోందన్నారు. సీఎం కప్ గ్రామీణ క్రీడాకారులకు పెద్ద వేదికగా మారిందని, ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

పోటీల్లో మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన విద్యార్థులు, యువకులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుతున్నారు. విజేతలను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నారు.

క్రీడల ప్రారంభ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్,ప్రజాప్రతినిధులు, మహమ్మద్ గౌసొద్దీన్,ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ లోకి కొనసాగుతున్న చేరికల పర్వం.

వనపర్తి పెబ్బేరు :భీఆ పార్టీ నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరికలు.మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి చేరికలపర్వం కొనసాగుతోంది.శుక్రవారం పెబ్బేరు పట్టణానికి చెందిన 4వ వార్డు 6వ వార్డు 9వ వార్డులలోని :భీఆ మాజీ అధ్యక్షులు తాటికొండ ఆంజనేయులు మరో 53 మంది :భీఆ నాయకులు కార్యకర్తలు, యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.బిఈ సందర్భంగా వనపర్తి నందిహిల్స్ లో గల ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెబ్బేరు మున్సిపాలిటీలోని 12 వార్డులకు 12 వార్డులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయం సాధించేల ప్రతి ఒక్కరు పనిచేయాలని ఎమ్మెల్యే వారికి సూచించారు.కార్యక్రమంలో మండలాధ్యక్షుడు, పెబ్బేరు విషయం మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షుడు, విజయ వర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పెబ్బేరు పట్టణ మాజీ అధ్యక్షులు వెంకట్రాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు రంజిత్ కుమార్, సదానంద రెడ్డి (చిట్టిబాబు) శివ, రణధీర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా...

## బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి ముత్యాల మహేష్..



**జహీరాబాద్ ప్రతినిధి జనవరి 31(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** జహీరాబాద్/పట్టణంలోని 22వ వార్డు వెంకటరమణ, కాలనీ నుంచి బిజెపి కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాకు ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా అని ఓటర్లను ముత్యాల మహేష్ విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా జహీరాబాద్ పట్టణ మున్సిపల్ ఎలక్షన్ నామినేషన్ లో భాగంగా మహేష్ మాట్లాడుతూ, నాకు ఒక్క అవకాశం ఇస్తే వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని, అంతేకాకుండా మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించడమే నా లక్ష్యంగా అభివృద్ధి కోసం యువత భవిష్యత్తు కోసం ఎన్నికల్లో పోటీ చేసేందుకు మీ ముందుకు వస్తున్నాను అని మహేష్ తెలిపారు,అంతేకాకుండా వార్డు అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం కావాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమని మున్సిపల్ ఎన్నికల్లో తనకు మద్దతు ఇచ్చి నన్ను ఆశీర్వదించాలని ముత్యాల మహేష్ కోరారు.

## జోరుగా కొనసాగుతున్న ఎన్నికల ప్రచారం

### మంత్రి దామోదర్ రాజా నరసింహ, చేస్తున్న అభివృద్ధి పనులు వివరిస్తూ



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 31 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:**ఆందోల్-జోగిపేట, మున్సిపాలిటీ పరిధిలో(9) వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తుపాకుల మీనా సునీల్ కుమార్, అవార్డు ప్రజలను ఇంటింటికి వెళ్లి వారిని కలిసి ప్రభుత్వం చేస్తున్నటువంటి పనులను,వివరిస్తూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ,సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి వర్యులు ఆందోల్- జోగిపేట మున్సిపాలిటీని,అభివృద్ధి పథంలో ముందుకు కొనసాగిస్తున్న సంగతి మీ అందరికీ తెలిసిందే మంత్రి దృష్టికి వచ్చిన ప్రతి ఒక్క సమస్యలను పరిష్కరిస్తూ, ఇంకా ఏమి సమస్యలు ఉన్న ఆందోల్ -జోగిపేట, మున్సిపాలిటీకి ఎన్నో నిధులు కావాలన్నా తీసుకోరావడానికి ఆయన పనులు చేయడానికి సిద్ధంగా ఉన్నారు.వారు చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లడం జరిగింది.పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపిస్తే, కాలనీ తో పాటు ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ లో ఉన్న (20) వార్డులు డెవలప్మెంట్ అవుతుందని ప్రతి గడపగడపకు తిరుగుతూ ఓటర్లకు వివరిస్తూ ముమ్మరంగా ప్రచారం ముందుకు కొనసాగింది,ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుపాకుల సునీల్ కుమార్,కన్నా అనిల్ రాజ్,అప్సర్,బాబా, రెడ్డిపల్లి,శ్రీనివాస్,సుధాకర్,రామచందర్, ప్రమీల,మంజు,వినోద, గౌస్య ,మరియు కాలనీ చెందిన ముఖ్యులు పాల్గొన్నారు....



# సకల ప్రాణులకు నీరే ప్రాణాధారం...

## వెల్చల్ గ్రామ సర్పంచ్ కావలి శ్రీనివాస్.



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 31(ప్రజాబలం)వికారాబాద్ జిల్లా:మోమిన్ పేట/** ప్రపంచంలో సకల ప్రాణులకు నీరే జీవనాధారం విద్యార్థులకోసం వాటర్ ప్యూరిఫైయర్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని వెల్చల్ గ్రామ సర్పంచ్ కావలి శ్రీనివాస్ అన్నారు,శనివారం మోమినిపేట మండల పరిధిలోని వెల్చల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐలెన్స్ టెక్నీషియన్స్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ్ కుమార్ పాఠశాల విద్యార్థుల కోసం వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం వల్ల గ్రామస్తుల అందరి తరపున వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు,ఐ లెన్స్ టెక్నాలజీస్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ్ కుమార్, పప్పు స్వామి, సి ఎస్ ఆర్ టీం లీడర్ రాందాస్ పల్లి మనోహర్, పాఠశాల పూర్వ విద్యార్థులు, మురళి ఐ లెన్స్ వాలంటీర్స్ వారు విద్యార్థులకు తాగునీటి సమస్య రాకుండా ఉండేందుకు, వాటర్ ప్యూరిఫైయర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం నిజంగా సంతోషించదగ్గ విషయం అన్నారు. అనంతరం టీం వాలంటీర్స్ ను,శాలువలతో సన్మానించారు,ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మల్లేశం, ఉప సర్పంచ్ రాజల రమేష్, మధుసూదన్ రెడ్డి, సంజీవరెడ్డి, దామోదర్ సాగర్, కంఠం ప్రభు సాగర్, సుధాకర్ రెడ్డి, విజేందర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.




## ఆదివారం నాడు బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్త నిరసనలు

హైదరాబాద్ కేసీఆర్ను సిట్ విచారణ పేరుతో ఉద్దేశపూర్వకంగా వేధిస్తున్నారంటూ రేపు రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నేతలు నిరసనలు చేపట్టనున్నారు. ఆదివారం పు రాష్ట్రవ్యాప్తంగా శాంతియుత ఆందోళనలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు నిచ్చారు. 12 వేలకుపైగా గ్రామాల్లో ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేయనున్నారు. ప్రతి మున్సిపల్, నియోజకవర్గ కేంద్రాల్లో బైక్ ర్యాలీలు, నల్ల జెండాలతో నిరసనలు చేపట్టనున్నారు. ధర్నాలు, రాస్తారోకోల ద్వారా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు నిర్వహిస్తారు. మాజీ మంత్రులు, సీనియర్ నేతలు పార్టీ శ్రేణులకు ఆందోళనల్లో పాల్గొనాలంటూ కేటీఆర్ పిలుపునిచ్చారు. నిరసనలు శాంతియుతంగా నిర్వహించాలని, పోలీసులతో ఘర్షణలు వద్దని సూచించారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com